కర్నూలు । నంద్యాల
వార్త
14 మే , 2024 మంగళవారం పేజీలు 4

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్న నాయకులు జిల్లా సర్వోన్నతాధికారి



**నంద్యాల, మే 13,ప్రభాతవార్తప్రతినిధి**
దేశం వ్యాప్తంగా 4వ విడత పోలింగు నిర్వహించారు.అందులో ఎపి వ్యాప్తంగా పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించారు. ఈఎన్నికలు ఉదయం 7గంటల నుండి సాయంత్రము 6గంటల వరకు చెదురు మోదరు సంఘటనలు తప్ప పోలింగు మొత్తం ప్రశాంతముగా జరిగింది. ఇందులో జిల్లాలోని అభ్యుర్థులు వారి కుటుంబ సభ్యులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. అందులో బాగంగా బనగానపల్లె తెలుగు దేశం అభ్యర్థి బిసి జనార్ధనరెడ్డి అక్కడే ఓటు వేశారు.అలాగే నంద్యాల పట్టణంలో వైసిపి అభ్యర్థి ప్రస్తుత యంయల్ఎ నేటి వైసిపి అభ్యర్థి అయిన శిల్పార విచంద్రదకిశోరురెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేశారు. అలాగే నంద్యాల తెలుగుదేశం పార్టిఅభ్యర్థి యన్యండి ఫరూక్ తన ఓటు హక్కును వినియోగించు కున్నారు. అలాగే అత్మకూరులో సిట్టింగ్ యంయల్ఎ శిల్పాచక్రపానిరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేశారు. శ్రీశైలం నియోజక వర్గం తెలుగు దేశం అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డి వెల్పనూరులో కుటుంబ సభ్యు లతో కలిసి ఓటు వేశారు. అలాగే నంద్యాల పార్లమెంటు తెలుగు దేశం అభ్యర్థి బైరెడ్డి శబరిఓటు వేశారు అలాగే నంద్యాల జిల్లా సర్వోన్నతాదికారి డాక్టరు కె.శ్రీనివా సులు నంద్యాల పట్టణంలో క్రాంతి నగరులో ఓటు వేశారు.





## ఓటు హక్కును.. వినియోగించుకున్న ప్రముఖులు



**ఎమ్మిగనూరు క్రైం, మే 04 ప్రభాతవార్త:**
ఎమ్మిగనూరు పట్టణంలో వివర్స్ కాలనీలోని జడ్పీహై స్కూల్ నందు ఎమ్మిగనూరు నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈసంధర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలను కోరారు. ఆమె వెంట భర్త బుట్టా శివ నీలకంఠ కూడ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆదేవిధంగా ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి ఎర్రకోట గ్రామంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. టిడిపి అభ్యర్థి బివి.జయనాగేశ్వర రెడ్డి, డాక్టర్ నిత్య రెడ్డిలు వీవర్స్ కాలనీ ఎలిమెంటరీ స్కూలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



# పోల్.. మార్చ్..!

- కొన్నిచోట్ల మోరాయించిన ఈవీఎంలు..
- ఆలస్యంగా ప్రారంభమైన పోలింగ్..
- సమస్యలు పరిష్కారించకుంటే ఓట్లేయమని ఆందోళన..
- పలు చోట్ల ఓట్లు గల్లంతు..
- ప్రశాంతంగా ముగిసిన సార్వత్రిక ఎన్నికలు..

**కోసిగి, మే 13, ప్రభాతవార్త**
శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది..ఓటర్లు తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకున్నారు. అయితే పోలింగ్ ప్రారంభమైన మొదటి రెండు గంటలు మాత్రం జిల్లాలోని అనేక పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు మొరాయించాయి.. కొన్నిచోట్ల ఉదయం 10 గంటల వరకు పనిచేయకపోవడంతో అధికారులు ఓటర్లు, కాస్తా ఆందోళన చెందారు..ఈ సారి పోలింగ్ కేంద్రాల వద్ద అధికారులు పెట్టిన నిబంధనల వల్ల పార్టీల శిభిరాలు పోలింగ్ కేంద్రాలకు దూరంగా ఏర్పాటు చేసారు. వికలాంగులు, మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయకపోవడంతో మహిళలు అసహనానికి గురయ్యారు..వికలాంగుల పోలింగ్ శాతం పెరిగినా..సాధారణ పోలింగ్ శాతం మాత్రం గతం కన్నా కొంత తగ్గింది. ఓటర్లలో అనాసక్తి పెరగడానికి గల కారణాలపై ఎవరికి వారు తమదైన రీతిలో విశ్లేశిస్తున్నారు.. పలు రాజకీయ పక్షాలు ఓటర్లను పోలింగ్‌కు కొన్ని గంటల ముందు ప్రలోభాలకు గురిచేయడం..అవి అందరికి చేరకపోవడం ఒక రకంగా పోలింగ్ తగ్గడానికి ప్రధాన కారణంగా విశ్లేషిస్తున్నారు..ఇక గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి జిల్లాలోని పలు నియోజకవర్గంలలో నోటాకు ఎక్కువ సంఖ్యలో ఓట్లుపడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. నోటు రాలేదని నోటాపై మక్కువ చూపినట్లు రాజకీయ పక్షాలు చమత్కార వాగ్బాణాలు వదులుతున్నారు. దీంతో ఏ రాజకీయ పక్షానికి ప్రయోజనం..ఎవరి ఓట్లు నోటాకు పడ్డాయి..అనే కోణంలో రాజకీయ కూడికలు, తీసివేతల్లో అభ్యర్థులు,, రాజకీయ పార్టీలు నిమగ్నమయ్యాయి..

• వివరాలు 2లో



**"తీర్పు ఇచ్చేందుకు ఓటర్లు కదలారు..ఐదేళ్లు పాలించే పాలకుడికి పట్టం కట్టేందుకు ఓటు బాట పట్టారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ జాతరకు వెళ్లినట్లుగా కేంద్రాలకు చేరారు.. కొత్తగా ఓటొచ్చిన యువత ఉత్సాహంతో.. దివ్యాంగులు, వయసు పైబడిన వారు ఎంత శ్రమైనా ఓర్చుకుంటూ వచ్చి ఈవీఎంను మీటారు.. అపరిష్కృత సమస్యలు పరిష్కారిస్తారని.. ఇచ్చిన హామీలు నెరవేరుస్తారని, బంగారు భవ్యిత్తుకు బాటలు వేస్తారని, అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుతారని, నియోజకవర్గాన్ని అత్యున్నతంగా తీర్చిదిద్దుతారనే ఆశతో ఎవరెన్ని చెప్పినా..ప్రలోభాలకు గురిచేసినా. తగ్గేది లేదంటూ ముందుకు వచ్చారు.. సదుద్దేశ్యంతో ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు"..**









## ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ రాజ్యసభ సభ్యులు.. టీజీ వెంకటేష్



**కర్నూలు విద్య, మే 13, ప్రభాతవార్త:**
కర్నూలు నగరంలోని ఎన్ఆర్ పేటలో ఉన్న శ్రీలక్ష్మీ ఇంగ్లీషు మీడియం హైస్కూల్ నందు ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్, వారి కుటుంబ సభ్యులు

## ఓటును వినియోగించుకున్న జిల్లా ఎస్పీ

**నంద్యాల క్రైం, మే 13, ప్రభాతవార్త:**
నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో తన ఓటు వేసి వినియోగించు కున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు అనేది ప్రతి ఒక్కరికి హక్కు. సక్రమమైన మార్గంలో సక్రమంగా వినియోగిస్తే ఎంతో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ నేపధ్యంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తుతో ఏర్పాటు చేశామని తెలిపారు.



## ఓటు హక్కు వినియోగించుకున్న.. ప్రముఖులు..!

**: ఓట్లు వేసిన అధికారులు, నాయకులు**



**కర్నూలు, మే 13, ప్రభాతవార్త :**
కర్నూలు జిల్లా కేంద్రంలో ఓటింగ్ ప్రశాంతంగా జరిగింది. జిల్లా కేంద్రంలో ఉన్న అధికారులు, నాయకులు తమ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజన ఏ క్యాంప్‌లోని ఇందిరా గాంధీ మెమోరియల్ పాఠశాలలో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. జాయింట్ కలెక్టర్ మౌర్య తన భర్తతో కలిసి సిల్వర్ జూబ్లీ కళాశాలలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. డిఐజి విజయ రావు ఆయన సతీమణితో కలిసి సిల్వర్ జూబ్లీ కళాశాలలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ తన భార్యతో కలిసి కొత్తపేటలోని సెయింట్ జోసెఫ్ విద్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓట్ హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రశాంతంగా జరుగుతున్నాయన్నారు జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు చాలా ప్రాధాన్యత ఉన్నదన్నారు పౌరులు ప్రతి ఒక్కరు బాధ్యతగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

సీనియర్ పొలిటిషన్ టీజీ వెంకటేష్ ఆయన కుటుంబ సభ్యులతో కలిసి ఎన్ ఆర్ పేట లోని శ్రీలక్ష్మి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు ఓటు హక్కును వినియోగించుకున్నారు. వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి ఏఎండి ఇంతియాజ్ కొత్తపేటలోని సెయింట్ జోసెఫ్ హై స్కూల్ లోని 177 వ పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు ఆయన స్వగ్రామమైన పంచలింగాలలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అక్కడి సిబ్బందితో ఆయన చర్చించారు. పోలింగ్ బూత్‌ల వద్ద ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా చూడాలని కోరారు. ప్రజలంతా ఓటు హక్కు ఉన్న వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తును తీర్చిదిద్దేది ఎన్నికల అని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కే బాబు రావు ఆయన స్వగ్రామమైన కోసగిలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పీజీ రాం పుల్లయ్య యాదవ్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి జిలాని భాష తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.









## చెదురు ముదురు మినహా... ప్రశాంతం

**: కర్నూలు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్ల అలసత్వం**
**: జిల్లాలో తక్కువ ఓటింగ్ శాతం నమోదు**
**: సిల్వర్ జూబ్లీ కళాశాలలో ఘర్షణ**
**: ఉస్మానియా ప్రాంతంలోని ఉమ్రాలో గొడవ**
**: ఒన్‌టౌన్ చైతన్య పాఠశాలలో ఆలస్యంగా సాగిన పోలింగ్**
**: ఏ క్యాంప్ మాంటిస్సోరిలో 8 గంటల వరకు సాగిన పోలింగ్**

**కర్నూలు, మే 13, ప్రభాతవార్త :**
కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ప్రశాంతంగా పోలింగ్ పూర్తవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. కాగా జిల్లాలో అతి తక్కువ పోలింగ్ శాతం కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో నమోదు కావడం గమనార్హం. నగరంలోని అధికారులు ప్రముఖులు వారి వారి ఓటు హక్కును వినియోగించుకున్న ప్రాంతాల్లో సందడి నెలకొంది. ఓటింగ్‌లో కొన్ని చోట్ల ఘర్షణలు, వివాదాలు చోటుచేసుకున్నాయి.

కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికలకు సంబంధించి ఓటర్లలో అలసత్వం కనిపించింది. గత ఎన్నికల్లో సైతం తక్కువ ఓటింగ్ శాతం నమోదు కావడంతో, ఈ దఫా ఓటింగ్ శాతం పెంచాలని ఉద్దేశంతో అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ఫలితం అంతంత మాత్రమే. సాయంత్రం ఐదు గంటల సమయానికి కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 58.15% పోలింగ్ నమోదు కావడం గమనార్హం. ఇక నగరంలో సీనియర్ పొలిటిషన్ టీజీ వెంకటేష్‌తో పాటు, టిడిపి అసెంబ్లీ అభ్యర్థి టీజీ భరత్, వైసిపి అసెంబ్లీ అభ్యర్థి ఇంతియాజ్, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రాంపుల్లయ్య యాదవ్, అసెంబ్లీ అభ్యర్థి జిలానీ భాషలతోపాటు, కలెక్టర్ డా.సృజన, డిఐజి విజయరావు, ఎస్పీ కృష్ణ కాంత్, జాయింట్ కలెక్టర్ లు వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఉదయం సిల్వర్ జూబ్లీ కళాశాలలో ఒక వివాదం చోటు చేసుకుంది. ఒక మహిళ ఓటు వేసేందుకు వెళ్ళగా అక్కడి అధికారులు ఆమెకు ఓటు వేయడం రాదు అనే చందంగా ఆమెకు ఓటు వేయడం చూపిస్తూ వారే టిడిపి బటన్‌పై నొక్కేశారు. దీంతో ఆమె అధికారులతో గొడవకు దిగింది. అక్కడి ఏజెంట్లు సైతం ఆమెకు సహకరించడంతో వివాదం పెరిగింది. అక్కడే ఉన్న వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షురాలు సత్యనారాయణమ్మ, ఆమె భర్త గడ్డం రామకృష్ణ వివాదంలో పాలుపంచుకోవడంతో వివాదం పెద్దగా అయ్యింది. దీంతో కొద్దిసేపు ఇరు వర్గాలు వాదనకు దిగాయి. అక్కడే ఉన్న పోలీసులు కల్పించుకుని చిన్నపాటి లాటిఛార్జితో పరిస్థితి చక్కబట్టారు. అప్పుడు రాజుకున్న వివాదం మధ్యాహ్నం రెండు గంటల వరకు కొనసాగింది. రెండు గంటల సమయంలో అక్కడికి ఎస్వీ మోహన్ రెడ్డి రావడంతో వైసిపి కార్యకర్తలకు ఉత్సాహం నెలకొంది. ఉదయం జరిగిన వివాదాన్ని మరోసారి రెచ్చగొట్టడంతో మళ్లీ గొడవ జరిగింది. ఈ గొడవలో ఒక వ్యక్తి తలకు గాయమైంది. మరికొందరు కొట్టుకున్నారు. చివరకు పోలీసులు ఇరుపక్షాలను శాంతింప చేశారు.

శ్రీరామ్ నగర్‌లో ఇతర ప్రాంతాలకు చెందిన ఇద్దరు దొంగ ఓట్లు వేస్తున్నారని వివాదం రేగడంతో వారిద్దరిని త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ మురళీధర్ రెడ్డి స్టేషన్ కు తరలించారు. అదేవిధంగా ఉస్మానియా కళాశాల ప్రాంతంలోని ఉమ్రా ప్రాంతంలో కొద్దిసేపు ఘర్షణ వాతావరణం నెలకొంది. విరుపక్షాలు వాదనకు దిగడంతో పోలీసులు జోక్యం చేసుకోవడంతో అదుపులోకి వచ్చింది. ఒన్ టౌన్‌లోని శ్రీ చైతన్య స్కూల్లో పోలింగ్ నిదానంగా సాగింది. అయితే అక్కడ మైనారిటీ ఓట్లు ఎక్కువగా ఉన్న కారణంతో అధికారులు ఉద్దేశపూర్వకంగా పోలింగ్ నిదానంగా చేస్తున్నారని వివాదం రేగింది. దీంతో వైఎస్ఆర్సిపి నాయకులు అధికారులతో గొడవకు దిగారు. ఉన్నతాధికారులు కల్పించుకొని ఆలస్యం జరక్కుండా వేగవంతంగా పోలింగ్ జరిగేలా చూశారు. అక్కడ పోలింగ్ రాత్రి ఏడు గంటల వరకు జరగడం గమనార్హం. ఇక ఏ క్యాంపు మాంటిస్సోరి పాఠశాలలోని 106, 107 పోలింగ్ బూత్‌లలో పోలింగ్ చాలా నిదానంగా సాగింది. పోలింగ్ సమయం ఆరు గంటలకు పూర్తయ్యి సమయానికి గేట్ల లోపల సుమారు 200 మంది క్యూలైన్లో ఉండడం గమనార్హం. అయితే ఓటర్లు సాయంత్రం ఐదు గంటల తర్వాత పెద్ద సంఖ్యలో వచ్చారని అందుకే అక్కడ పోలింగ్ ఆలస్యంగా జరుగుతుందని అక్కడి అధికారులు వివరించారు. మొత్తం మీద కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పోలింగ్ ప్రశాంతంగా పూర్తయింది.



## మండలంలో కురిసిన.. భారీవర్షం..!

**- పొంగిన వాగులు,వంకలు**
**- సేద్యానికి సిద్ధమవుతున్న రైతులు**



**మంత్రాలయం,మే 13.ప్రభాతవార్త:**
మంత్రాలయం మండలంలో ఆదివారం రాత్రి భారీవర్షం కురిసింది. ముఖ్యంగా మండల పరిధిలోని మాధవరం, రాంపురం,కాచాపురం,రచ్చుమర్రి,మాలపల్లి,సింగరాజనహళ్ళి,సుంకేశ్వరి,వగరూరు,వి.తిమ్మాపురం,బూదూరు,సూగూరు,చిలకలడోణ,కల్లుదేవకుంట,చెట్నహళ్ళి,మంత్రాలయం తదితర గ్రామాల్లో ఈ భారీవర్షం కురిసింది. సుమారు రెండు గంటలపాటు ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. మండలంలో సుమారు 59.4 ఎంఎంవర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలియజేశారు.భారీ వర్షం కురవడంతో సూగూరు, కల్లుదేవకుంట, మాధవరం, తిమ్మాపురం గ్రామాల్లోని వంకలు,వాగులు పొంగి ప్రవహించాయి. పొలాల్లో వర్షపునీరు వచ్చి చేరింది.మండలంలోని ఆయా గ్రామాల్లో ఈ భారీవర్షం కురవడంతో ముందస్తు సేద్యానికి ఈ వర్షం అనువుగా ఉంటుందని ఆయా గ్రామాల రైతులు తెలిపారు.ఈ సంవత్సరమైనా సకాలంలో వర్షాలు కురిసి రైతులకు అధిక దిగుబడులు రావాలని ఆయా గ్రామాల రైతులు ఆకాక్షించారు.

## నందికొట్కూరులో.. టెన్సన్.. టెన్సన్..!





**నందికొట్కూరు,మే 13,ప్రభాతవార్త:**
సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రారంభమైన రెండు గంటల అనంతరం నాయకులు పోలింగ్ సరళని తెలుసుకునేందుకు ప్రముఖ నాయకులు అందరు ఒకేసారి రావడంతో టెన్సన్ టెన్సన్ పరిస్థితి నెలకొంది. జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో 64,65,66, పోలింగ్ కేంద్రాలకు ముందుగా నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి శబరి తండ్రి మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి రాగా అదే సమయంలో శాప్ ఛైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి రావడంతో టెన్సన్ వాతావరణం నెలకొంది. పట్టణ సి.ఐ. జి.ప్రకాష్‌కుమార్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి వెంట ఉన్న వారిని లోపలికి అనుమతి ఇవ్వకపోవడంతో సిద్ధార్థరెడ్డి కొంత అసహనం వ్యక్తం చేశారు. అప్పటికే లోపల ఉన్న బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి పోలింగ్ కేంద్రం వద్ద బయటివారు గుంపులు గుంపులుగా ఉన్నారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఇద్దరు పోలింగ్ కేంద్రం వద్ద ఉండడంతో ఏమి జరుగుతుందోనని ఓటర్లు భయాందోళనకు గురి అయ్యారు. పోలీసులు చొరవ తీసుకోవడంతో ఓటర్లు ఊపిరి పీల్చుకున్నారు.



# ఓటమి భయంతోనే అలజడులు..!

**చాగలమర్రి,మే13,ప్రభాతవార్త:**
ఆళ్లగడ్డ నియోజకవర్గంలో జరుగుతున్న శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి భయంతోనే వైసీపీ నాయకులు అక్కడక్కడ అలజడులు సృష్టిస్తున్నారని ఆళ్లగడ్డ అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖిలప్రియ పేర్కొన్నారు. సోమవారం ఆమె చాగలమర్రిలోని పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ సరళిని పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చాగలమర్రి మండలంలో సుమారు 82శాతం పోలింగ్ జరిగిందని ఈ ఎన్నికల్లో తప్పక విజయం సాధిస్తామని ఆమె ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ నాయకులు తమ ఓటమిని అంగీకరిస్తూ నియోజకవర్గంలోని రుద్రవరం మండలం, పలు చోట్ల ఘర్షణలకు దిగడం జరిగిందన్నారు. ప్రజలు, తెలుగుదేశం పార్టీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు



వైసీపీని సాగనంపడానికి చాలా కసితో పనిచేశారన్నారు. తాము ఆళ్లగడ్డలో ప్రశాంతంగా ఎన్నికలు జరగాలని కోరుకున్నామని కాని వైసీపీ నాయకులు అల్లర్లకు పాల్పడడం దురదృష్టకరమన్నారు. ఆళ్లగడ్డను గుండాయిజంగా మారుస్తున్నామని బురదజల్లే వైసీపీ నాయకులు ఇప్పుడు ఏమి సమాధానం చెబుతారని ఆమె ప్రశ్నించారు. ఆళ్లగడ్డలో ప్రెస్‌మీట్‌లో వైసీపీ నాయకులు అల్లర్లకు పాల్పడతారని చెప్పడం జరిగిందని అన్నట్లుగానే వారు 6గంటలకు రుద్రవరంలో గొడవలు పెట్టుకున్నరన్నారు. ఈ భయంకరమైన వాతావరణం ఎందుకు సృష్టిస్తున్నారో అర్థంకావడంలేదన్నారు. అభ్యర్థితోపాటు రెండు వాహనాలకు మాత్రమే అనుమతి ఉందని దానికి విరుద్ధంగా ప్రత్యర్థులు ఎర్రగుడిదిన్నె గ్రామం నుండి వారి బ్యాచ్‌ను మొత్తం తీసుకుని పోలింగ్ కేంద్రాల వద్ద తిరుగుతూ గొడవలు సృష్టిస్తున్నారన్నారు. ఎంత అలజడులు సృష్టించిన ప్రజలు ఓటు వేసేందుకు బారులు తీరారని తాము అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నామని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర మైనార్టీసెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్ అన్సర్‌బాషా, కొలిమి షరీఫ్, జిల్లా బీసీసెల్ స్పోక్‌పర్సన్ సల్ల నాగరాజు, మౌలాలి, జెట్టి నాగరాజు, అనిఫ్, దాదాబీడీ బాషా, ముల్లా అజీమ్, ఇర్షాద్, రాజేంద్ర, మహమ్మద్ గౌస్, బారిక్ చామల్ తదితరులు పాల్గొన్నారు.

## పోల్ మార్చ్..!

(మొదటి పేజీ తరువాయి ) :

**విశిష్టతను చాటిన పోలింగ్ సరళి:** పోలింగ్ సరళి ఈసారి విశిష్టతను చాటింది. ఉదయం 7 గంటలకు ప్రారంభం కావాల్సిన పోలింగ్ ఈవీఎంలు మొరాయించడంతో కాస్తా ఆలస్యంగా మొదలైంది..కాగా అసలే ఉదయం నుండి వర్షం వస్తుండడంతో ఓటర్లు ఉదయం కాస్తా ఆలస్యంగా ఓటింగ్ బూత్‌లకు చేరుకున్నారు..దీంతో బారులు తీరారు. ఓటేసేందుకు పోటెత్తారు..ఈ మేరకు మధ్యాహ్నాం వరకు క్రమేణా పెరుగుతూ వచ్చింది..దీంతో మూడు గంటలకే ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అంతేకాక పలు పోలింగ్ కేంద్రాలను ఆయా పార్టీల అభ్యర్థులు సందర్శించి ఓటింగ్ సరళిని పరిశీలించారు. టిడిపి అభ్యర్థి మాధవరం రాఘవేంద్రరెడ్డి, వైకాపా అభ్యర్థి బాలనాగిరెడ్డిలు ఆయా పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. కాగా అక్కడక్కడ స్వల్ప ఉద్రిక్తతలు మినహా ప్రధాన సంఘటనలు ఏమి జరగకపోవడంతో పోలీసు యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది..అలాగే ఓట్లు గల్లంతు అయ్యాయని పలువురు ఆందోళన చెందారు..

**65.78శాతం పోలింగ్:** ఈ ఎన్నికల్లో మంత్రాలయం నియోజకవర్గంలో 65.78 శాతం పోలింగ్ జరిగినట్లు ఎన్నికల అధికారులు ధ్రువీకరించారు. ఉదయం 6 గంటల వరకు ఎన్నికల సిబ్బంది సామాగ్రిని సిద్ధం చేసుకుని, 6.30 గంటలకు ఆయా పార్టీల ఏజెంట్ల ఎదుట మాక్ పోలింగ్ నిర్వహించారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమయింది. గతంతో పోలిస్తే ఈ సారి ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో ఎటువంటి తీవ్ర ఘర్షణలకు తావు లేకుండా పూర్తయ్యాయి.. పోలీసుల బందోబస్తు కాస్త తగ్గింది..దీంతో పలుచోట్ల తోపులాటలు చోటుచేసుకున్నాయి.. సాయంత్రం 6 గంటలకు ఈవీఎంలను ఏజెంట్ సమక్షంలో లాక్ చేసారు..

**మొరాయించిన ఈవీఎంలు: గంటల తరబడి నిరీక్షించిన ఓటర్లు:** నియోజకవర్గంలోని పలు పోలింగ్ కేంద్రాల్లోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు(ఈవీఎం) పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కాకుండానే ఉదయం పూట మొరాయించాయి.దీంతో ఎన్నికలు అధికారులు మరో ఈవీఎం ఏర్పాటు చేసారు. అది కూడా మొరాయించింది..మళ్లీ ఇంకోటి తెచ్చి బిగించాక రెండు గంటలకు ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైయింది. దీంతో అంతసేపు ఓటర్లు నిరీక్షించాల్సి వచ్చింది..మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 98,99 పోలింగ్ బూత్‌లలో అత్యధికంగా ఓట్లు ఉన్నాయి..దీంతో వందలాది మంది క్యూ కట్టారు. వికలాంగులు ఇబ్బందులు పడ్డారు. వృద్దులు అంతసేపు క్యూలో నిలుచోలేక ఆరుబయట కూర్చున్నారు. దీంతో మహిళలు కాస్తా అగచాట్లు పడ్డారు..కొంతమందికి ఓపిక నశించడంతో సొమ్మసిల్లిపోయారు...

**కర్నూలు జిల్లా పోలింగ్ శాతం:**

కర్నూలు..60.15 శాతం, కోడుమూరు.. 63.14 శాతం, ఆదోని.. 59.35 శాతం, ఎమ్మిగనూరు..68.45శాతం, ఆలూరు.. 67.27 శాతం, మంత్రాలయం..65.78 శాతం, పత్తికొండ.. 67.80శాతం,

## గోనెగండ్లలో ప్రశాంతంగా ఓటింగ్

**- రాత్రి 8గంటల వరకు పోలింగ్ - 81శాతం పోలింగ్**



**గోనెగండ్ల మే 13 ప్రభాతవార్త :** గోనెగండ్ల మండలంలో సోమవారం జరిగిన ఎమ్మెల్యే,ఎంపీల ఓటింగ్ రాత్రి 8 గంటల వరకు ప్రశాంతంగా జరిగింది.మండల వ్యాప్తంగా రాత్రి 8 గంటల వరకు దాదాపు 81 శాతం పోలింగ్ జరిగినట్లు తహశీల్దార్ పార్వతి తెలిపారు.అయితే మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు.మండలంలో ని 20 గ్రామపంచాయతీలలో 67 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. 57,878 ఓట్లు ఉన్నాయి,అందుకు గాను 81శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునా న్రు.మండల కేంద్రమైన గోనెగండ్లలోని బస్టాండ్ స్కూల్ ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌ను అడిషినల్ ఎస్పీ నాగబాబు పరిశీలించారు.అక్కడి పోలింగ్ అధికారులను ఓటింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు.కులుమాల గ్రామంలో పెద్దక్క వృద్దురాలు తన ముని మనవడుతో పోలింగ్ కేంద్రంకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.అలాగే ఐరన్‌బండ ఏ వేముగోడు గ్రామాలలో వృద్దులు వీల్ ఛైర్‌పై వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు.మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ రామకృష్ణయ్య గట్టి బందోబస్తు నిర్వహించారు.వేముగోడు,ఐరన్‌బండ గ్రామంలో రాత్రి 8 గంటల వరకు ఓటర్లు బారులు తీరి తమ ఓట్లు హక్కును వినియోగించుకున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు....



**గడివేముల, మే13, ప్రభాతవార్త;**

అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గడివేముల మండలంలో 42 పోలింగ్ బూత్‌లలో సోమవారం ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో 34,411 మొత్తం ఓట్లు ఉన్నాయి. ఇందులో స్త్రీలు 17,512, పురుషులు 16,897, ట్రాన్స్‌జెండర్ 02 ఓటర్లు ఉన్నారు. మండలంలో ప్రధానంగా వైసీపీ, టీడీపీ పార్టీల అభ్యర్థులకు పోటాపోటీగా ఓటర్లు ఓటు వేసినట్లు సమాచారం. అసలు అంచనాలకు అందకుండా ఈ ఎన్నికల్లో ఓటరు తమ తీర్పు ఇవ్వబోతున్నట్లు భారీగా ఓటర్లు ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాలకు చేరుకుని తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని భారీగా హాజరయ్యారు. మండలంలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. చెదురు, ముదురు సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఎన్నికల సాధారణ పరిశీలకుడు, ఐఎఎస్ పంకజ్‌కుమార్, లిజనింగ్ ఆఫీసర్ ఆంజనేయులు, విజయ్‌కుమార్‌లు మండలకేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఎఘనలు జరగకుండా పటిష్ట భద్రత చర్యలను గడివేముల ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్య పర్యవేక్షించారు. సోమవారం సాయంత్రం గడివేములలో భారీ ఉరుములు, మెరుపులతో కూడిన వర్ష కురిసినప్పటికీ సైతం ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు భారీగా పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం సమయం 6 గంటల వరకు మాత్రమే పోలింగ్ నిర్వహించడానికి వీలున్నందున ఆరు గంటల్లోపు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఓటర్లకు అధికారులు స్లిప్పులు ఇచ్చి వారికి తమ ఓటుహక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నారు. భారీ వర్షం కారణంగా విద్యుత్‌కు అంతరాయం ఏర్పడడంతో రాత్రి సమయం కావడంతో కాస్త ఓటర్లు ఇబ్బందికి గురయ్యారు.

## శ్రీశైలం నియోజకవర్గం గడ్డపై తెలుగుదేశం జెండా ఎగరవేస్తాం

**ఆత్మకూరు మే13,ప్రభాతవార్త:** శ్రీశైలం నియోజకవర్గం గడ్డపై తెలుగుదేశం జెండా ఎగరవేసేందుకు ఓటర్లు తమ ఓటు హక్కుతో టిడిపి పార్టీకి భారీ మెజార్టీ అందించేందుకు ఓటర్లు ముందుకు రావడం జరిగింది. సోమవారం జరిగిన ఎన్నికల్లో గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ప్రజాభిమానంతో టిడిపి పార్టీకి అత్యధిక మొగ్గు చూపిన్నట్లు ఓటర్లు చర్చించుకోవడం జరిగింది. జూన్ నెల 5వతేదిన ఓటరుల తీర్పు అభ్యర్థుల గెలుపు ఓటమిలపై కౌంటింగ్ కానుంది. ఈ సార్వత్రిక ఎన్నికల్లో గెలుపు ఓటమి వైసిపి టిడిపి అభ్యర్థుల మధ్య హోరాహోరిగా కొనసాగింది. ప్రజాభిమానంతో టిడిపి గెలుపుకు విజయ కేతం ఎగరవేయడం ఖాయంగా మారింది. నియోజకవర్గంలో టిడిపి పార్టీకి 6వేల నుంచి 15వేల లోపు భారీ మెజార్టీతో టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డి గెలుపొందనున్నట్లు నిఘా వర్గాలు ముందస్తుగానే వెల్లడించనున్నాయి. అత్యధికంగా పురుషులు, మహిళలు టిడిపి పార్టీకి అత్యధికంగా మొగ్గు చూపిన్నట్లు సమాచారం. ప్రతి పోలింగ్ బూత్ దగ్గర ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోని బయటికి వచ్చిన తర్వాత ఓ ప్రత్యేక సర్వే నిర్వహించడంతో దాదాపుగా ఒక్కొక్క పోలింగ్ బూత్ దగ్గర 50 నుంచి 70మందిని తెలిసిన వారిని, తెలియని వారిని ఓటు ఏ పార్టీకి వేశారో అని అడుగగా స్వచ్ఛందంగా నేను తెలుగుదేశం పార్టీకి ఓటు వేశామని అందరు ముందుకు చెప్పడం ఇదే మొదటి సారి శ్రీశైలం నియోజకవర్గంలో 1,96,116మంది ఓటర్లు ఉండగా అందులో దాదాపు 1,30లక్షకు పైగా టిడిపికే అత్యధికంగా వేసిన్నట్లు మరో సమాచారం. ఈసారి సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలో మార్పు రావడంతో గెలుపు కోసం స్వచ్ఛందంగా ప్రజాభిమానంతో టిడిపి పార్టీని భారీ మెజార్టీతో గెలిపించేందుకు నియోజకవర్గ ప్రజలు ముందుకు వచ్చారని ఇదే నిదర్శనం. శ్రీశైలం టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డి ప్రజాశ్రేయోస్సు కోసం పాటుపడుతూ నిత్యం ప్రజలోనే ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ నియోజకవర్గ ప్రజల నుంచి ఆదారభిమానలు సంపాదించుకోని నేడు సార్వత్రిక ఎన్నికల్లో శ్రీశైలం నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీతో గెలుపొందనున్నట్లు నిఘా వర్గాలు తెలుపుతున్నాయి.

## ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

**ఆలూరు,మే 13,ప్రభాతవార్త :**

ఆలూరు నియోజకవర్గంలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి దేవనకొండ మండలంలో దేవనకొండ, తెర్నేకల్,ఆస్పరి మండలంలో ఆస్పరి,జొహరాపురం, ఆలూరుమండలంలో మొలగవల్లి,ఆలూరు, కురుకుంద,హొళగుంద మండలంలో హెబ్బటం,హొళగుంద,హాలహర్వి మండలంలో గూళ్యం,హొసళ్లి,హాలహర్వి తదితర గ్రామాల్లో ఎన్నికల పోలింగ్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్బంగా విరుపాక్షి మాట్లాడుతూ సిఎం జగన్ ప్రవేశపెట్టిన అభివృద్ధి,సంక్షేమ పథకాలతో రెండోసారి రాష్ట్రంలో వైసిపి పార్టీని రాష్ట్ర ప్రజలు అఖండ మెజార్టీతో గెలిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయనతో పాటు నాయకులు కుందనగుర్తి నాగప్ప,పాల్తూరు గోవిందు,భాష,జొండే సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు..



**ఎమ్మిగనూరు క్రైం, మే 04 ప్రభాతవార్త:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ మే 13 తేది ఉదయం 7గంటల నుండి ప్రారంభం అయ్యింది. వేల సంఖ్యలో ఓటర్లు పోలింగ్ బూత్‌లకు తరలివచ్చారు. కొన్ని పోలింగ్ బూతుల్లో అయితే ఓటర్ల జాతర కనిపించింది. పోలింగ్ బూతుల దగ్గర సందడి నెలకొంది. వందల మంది క్యూలో కనిపించారు. ముఖ్యమైన అంశం ఏంటంటే..పోలింగ్ బూత్‌ల దగ్గర పురుషులు కంటే మహిళలు పెద్ద సంఖ్యలో కనిపించటం విశేషం.గతంలో ఎప్పుడు లేని విధంగా ఉదయమే పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు వేల సంఖ్యలో ఒకేసారి తరలిరావడంతో పెద్ద పెద్ద క్యూలు కనిపించాయి. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా ఓటర్లు ఉదయం ఏడు గంటల నుంచే పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది. సోమవారం ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది. ఓటింగ్ సరళిని పరిశీలిస్తే..గతంతో పోలిస్తే అంటే 2019తో పోల్చుకుంటే కొన్ని ప్రాంతాల్లో తక్కువ నమోదు కాగా..మరికొన్ని ప్రాంతాల్లో కాస్త ఎక్కువ ఓటింగ్ శాతం నమోదు అయింది. ఉదయం భారీగా ఓట్లు వేయడానికి ఓటర్లు రాగా..సాయంత్రానికి తగ్గిపోయారు. ఎమ్మిగనూరు అసెంబ్లీ నియోజకవర్గంలో సాయంత్రం 5గంటలకు గాను 68.48 శాతం నమోదైయిందని అధికారులు తెలిపారు. అయితే పోలింగ్ బూత్‌ల దగ్గర ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జిల్లా అధికార యంత్రాంగం పటిష్ట భద్రతను ఏర్పాటు చేశారు.

## వెల్దుర్తి మండలంలో 76.77 శాతం పోలింగ్



**వెల్దుర్తి,మే13,ప్రభాతవార్త**

వెల్దుర్తి మండలంలోని 23 గ్రామపంచాయతీల్లోని పోలింగ్ కేంద్రాల్లో సోమవారం జరిగిన అసెంబ్లీ,లోక్‌సభ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.పలుచోట్ల పోలింగ్ కేంద్రాల వద్ద బారికేడ్లు ఏర్పాటుచేయకపోవడంతో స్త్రీలు,పురుషులు ఒకేసారి ఓట్లు వేసేందుకు క్యూలో నిల్చుని పోలింగ్ కేంద్రంలోకి వెళ్లడంతో కాస్తా ఇబ్బందులు పడ్డారు.మరికొన్నిచోట్ల వృద్ధులను పోలింగ్ కేంద్రాల వద్దకు ఓట్లు వేయించేందుకు ఎత్తుకొని వచ్చారు.మండలంలోని 58 పోలింగ్ కేంద్రాల్లో 50956 మంది ఓటర్లు ఉన్నారు.దాదాపుగా 76.77 శాతం ఓట్లు పోలైనట్లు అధికారులు తెలిపారు.పోలింగ్ కేంద్రాల వద్ద బిఎల్‌ఓలు,వైద్యసిబ్బంది విధులు నిర్వహించారు.ఓటర్లకు మౌలిక వసతులు కల్పించారు.త్రాగునీటిని ఏర్పాటుచేశారు.అల్లుగుండు,వెల్దుర్తిలోని కొన్ని పోలింగ్ కేంద్రాలను మోడల్ పోలింగ్ కేంద్రాలుగా తీర్చిదిద్ది రెడ్‌కార్పెటు పరచి,బెలూన్లతో ఓటర్లను స్వాగతం పలికారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసు అధికారులు,సిబ్బంది బందోబస్తు చర్యలు చేపట్టారు.ఎన్నికల అధికారులైన మండల తహశీల్దార్ అనంత ఆచారి,ఎంపిడిఓ శివశంకరప్ప,ఇఓఆర్డీ నరసింహులు,ఏఓ అక్బర్‌బాష,ఎంఇఓ ఇందిర తదితరులు ఆయా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.విద్యుత్ ఏఇ రాఘవేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో విద్యుత్‌కు అంతరాయం లేకుండా సిబ్బంది చర్యలు తీసుకున్నారు.

**-పత్తికొండ తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి కెఇ శ్యాంబాబు పోలింగ్ కేంద్రాల పరిశీలన...**

మండలంలోని వెల్దుర్తి,రామళ్లకోట,చెరుకులపాడు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పత్తికొండ తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి కెఇ శ్యాంబాబు సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు.ఆయనతో పాటు ఆయా పోలింగ్ కేంద్రాల్లో జిల్లా తెదేపా నాయకులు బొమ్మన శివశంకర్‌రెడ్డి,బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడు,కెఇ నిఖిలేష్‌గౌడ్,మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్,బొమ్మన రమాకాంత్‌రెడ్డి,మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్ తదితరులు పోలింగ్ సరళిని పరిశీలించారు.

## ఎన్నికల సరళి పర్యవేక్షించేందుకు వార్ రూం ఏర్పాటు



**కర్నూలు న్యూసిటి, మే 13, ప్రభాతవార్తః**

జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి జిల్లా అధ్యక్షులు పి తిక్కారెడ్డి ప్రధాన కార్యదర్శి అకేపోగు ప్రభాకర్, జిల్లా లీగల్‌సెల్ అధ్యక్షులు కెఇ జగదీష్‌కుమార్ అధ్వర్యంలో ఎన్నికల సరళిని పర్యవేక్షించేందుకు వార్ రూంను ప్రారంభించారు. కార్యక్రమంలో టిడిపి లీగల్‌సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దాశెట్టి శ్రీనివాసులు, లీగల్‌సెల్ నగర అధ్యక్షులు ఎస్ ఏ సుభాన్, కర్నూలు జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు టిడిపి నగర ఉపాధ్యక్షులు బి కృష్ణమూర్తి, టిడిపి నగర సంయుక్త కార్యదర్శి కె మద్దిష్, లీగల్‌సెల్ సభ్యులు ఎం శాంతకుమార్, జి భాస్కర్, జనసేన లీగల్‌సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె శ్రీధర్, బిజెపి లీగల్‌సెల్ జిల్లా కన్వీనర్ బి మోహన్‌రెడ్డి, కో కన్వీనర్ డి నరసింహులు పాల్గొని జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులతో సమన్వయం చేసుకుంటూ వార్ రూం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఒకటి రెండుచోట్ల తప్ప జిల్లా అంతట ఎన్నికల సరళి ప్రశాంతంగా సాగుతోంది.

## మల్లెపల్లిలో తెదేపా కార్యకర్తపై వైకాపా వర్గీయుల దాడి

**- బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు...**



**వెల్దుర్తి,మే13,ప్రభాతవార్త :** మండలంలోని మల్లెపల్లి గ్రామంలో సోమవారం శాసనసభ ,లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా ఇరువర్గాల నాయకులు గ్రామంలో వాగ్వివాదానికి దిగారు.ఈ తరుణంలో తెదేపా కార్యకర్త రాజుపై వైకాపా వర్గీయులు దాడికి దిగారు.ఈ దాడిలో రాజు తలకు రక్తగాయాలు అయినట్లు తెలిసింది.దీంతో గ్రామంలో కొంతసేపు ఉద్రిక్తత నెలకొంది.విషయం తెలుసుకున్న సిఐ,ఎస్సైలు పోలీసు సిబ్బందితో అక్కడకు చేరుకొని ఇరువర్గాల నాయకులు తలపడే ప్రమాదముందని గ్రహించి ఇరువర్గాల వారిని చెదరగొట్టారు.ఈ ఘటనపై బాధితుని ఇంటివద్దకు వెళ్లి విచారించారు.బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు.కేసుకు సంబంధించి వివరాలు తెలియాల్సి ఉంది.పోలింగ్ బూతులకు వెళ్లి శాంతియుతంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రజలకు పోలీసు అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో సిఐ,వెల్దుర్తి ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి,ఎస్‌బి హెడ్‌కానిస్టేబుల్ ఖాజాహుస్సేన్,హెచ్‌సి సుధాకర్,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓటుహక్కు వినియోగించుకున్న బీసీ రాజారెడ్డి



**బనగానపల్లెరూరల్,మే13,ప్రభాతవార్త:** బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్దన్‌రెడ్డి సోదరులు, మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి, బీసీ రామనాథరెడ్డిలు సోమవారం తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. స్థానిక కస్బా పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రానికి బీసీ రాజారెడ్డి ఆయన సోదరుడు బీసీ రామనాథరెడ్డిలు చేరుకుని ఓటుహక్కు వినియోగించుకుని పోలింగ్ సరళిని పరిశీలించారు. ఈ ఎన్నికల్లో ప్రజలు టీడీపీకి పట్టం కడతారని రాష్ట్రంలో టీడీపీ అభ్యర్థులు మంచి మెజార్టీతో విజయం సాధిస్తారని బీసీ రాజారెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## బేతంచెర్లలో రెండు మూడు చోట్ల గొడవలు మినహా ఎన్నికలు ప్రశాంతం

**- స్వతంత్ర అభ్యర్థి పై వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాజేంద్రనాథ్ అనుచరులు దాడి చేసి కారు అద్దాలు పగలగొట్టారని బాధితుడి ఆరోపణ**



**బేతంచెర్ల,మే13,ప్రభాతవార్త:**

సార్వత్రిక ఎన్నికలు ఉదయం నుండి ప్రశాంతంగా ప్రారంభమైనప్పటికి రెండు మూడు చోట్ల గొడవలు జరిగాయి. అలాగే డోన్ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి పి.ఎన్.బాబు పై వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుగ్గన రాజేంద్రనాథ్ అనుచరులు దాడి చేశారని బాధితుడు ఆరోపించారు. ఈ విషయం పై స్థానిక పోలీసులను ఆశ్రయించినట్లు ఆయన తెలిపారు. మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 7గంటల నుండి పోలింగ్ ప్రారంభమైంది. అంబాపురం, గోరుమాను కొండ, డ్రైవర్స్ కాలనీ, మరికొన్ని గ్రామాల్లో ఈవీఎంలు మొరాయించడంతో ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది. పట్టణంలోని ఎంఈవో ఆఫీస్ వద్ద ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్ వద్ద వైఎస్సార్‌సీపీ సానుభూతిపరుడు ప్రతిసారి పోలింగ్ బూత్‌లోకి వెళ్లి వస్తున్నాడని టీడీపీ వర్గీయులు ప్రశ్నించడంతో ఇరు వర్గాల మధ్య వాదోపవాదాలు పెరిగాయి. దీంతో ఇరువర్గాలు వారి వారి అనుచర వర్గాలతో సంఘటన స్థలానికి చేరుకోవడంతో వాతావరణం ఉద్రిక్తంగా మారింది. ఒకరినొకరు దూషించుకోవడం, తోపులాట చేసుకోవడం జరిగింది. సవాళ్లు, ప్రతిసవాళ్లు విసురుకున్నారు. విషయం తెలుసుకున్న ఆర్మ్‌డ్ పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టడంతో సమస్య సద్దుమణిగింది. అలాగే మరికొన్ని పోలింగ్‌స్టేషన్లల్లో అక్కడక్కడ వాగ్వివాదాలు జరిగినప్పటికి అక్కడి పోలీస్ సిబ్బంది సర్దుబాటు చేయడం జరిగింది. అలాగే వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వెంట స్వతంత్ర అభ్యర్థి పి.ఎన్.బాబు వాహనం ఫాలో అయింది. ఇందులో భాగంగా బుగ్గన పట్టణంలోని తన ఇంటి వద్దకు చేరుకుని ఇంట్లోకి వెలుతుండగా వెనుకనే పి.ఎన్.బాబు వాహనం ఆగినట్లు తెలిసింది. తనను ఎందుకు ఫాలో అవుతున్నావని మంత్రి ప్రశ్నించగా తాను స్వతంత్ర అభ్యర్థినని నీ వెంట రాకూడదా అని అనడంతో మంత్రి ఇది తన ఇల్లు అని ఇక్కడకు ఎందుకు వచ్చావని ఎవరు నీవని అడిగినట్లు పి.ఎన్. బాబు తెలిపారు. తాను స్వతంత్ర అభ్యర్థి పి.ఎన్.బాబు అని చెప్పగానే తన పట్ల మంత్రి హేళనగా మాట్లాడుతూ కులం పేరుతో దూషించి తన అనుచరులతో వాహనం పై దాడిచేసి అద్దాలు పగలగొట్టించారని పిఎన్ బాబు ఆరోపించారు. అంతలోగానే పోలీసులు రావడంతో దాడికి పాల్పడిన వారు అక్కడి నుంచి వెళ్లిపోయారని పిఎన్ బాబు తెలిపారు. ఈ విషయం పై స్థానిక పోలీసులకు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుగ్గన రాజేంద్రనాథ్‌తోపాటు అతని అనుచరుల పై ఫిర్యాదు చేసినట్లు పిఎన్ బాబు తెలిపారు. పోలింగ్ సమయం ముగిసే గంట ముందు వడగండ్ల వాన పడడంతో పలు చోట్ల ఓటర్లు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. వాతావరణశాఖ ముందస్తుగా హెచ్చరించినా పోలింగ్ కేంద్రాల వద్ద అధికారులు తగిన ఏర్పాట్లు చేయకపోవడం గమనార్హం. పలు చోట్ల ఈవీఎంల పనితీరు మందకొడిగా సాగుతుండడంతో క్యూలో గంటల సేపు వేచి ఉన్న ఓటర్లకు కనీస తాగునీటి వసతి ఏర్పాటు చేయకపోవడం పట్ల పలువురు ఓటర్లు అసహనం వ్యక్తం చేశారు. రాత్రి పొద్దుపోయేంతవరకు పోలింగ్ జరిగింది.

## టిడిపి అభ్యర్థుల గెలుపు తధ్యం

**- మొమిన్ షభాన**

**: నియోజకవర్గంలో ప్రతి పోలింగ్ కేంద్రంను సందర్శన**

**: ఓటు హాక్కును వినియోగించుకోని మహిళలకు ఆదర్శం**

**: ఎన్‌డిఏ కూటమి గెలుపుతో రాష్ట్ర అభివృద్ధి**

**: ఎంపి అభ్యర్థి బైరెడ్డి శబరి, అసెంబ్లీ అభ్యర్థి బుడ్డా గెలుపు**



**ఆత్మకూరు మే13,ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి నంద్యాల పార్లమెంట్ ఎంపి అభ్యర్థిగా బైరెడ్డి శబరి, శ్రీశైలం నియోజకవర్గం టిడిపి అసెంబ్లీ అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డి గెలుపు తధ్యమంటూ బిజెపి మోర్చ విభాగం మైనార్టీ సీనియర్ మహిళ నాయకురాలు తెలంగాణ ఇంచార్జీ మోమిన్ షభాన పేర్కొన్నారు. సోమవారం ఆత్మకూరు మండలంలో పలు పోలింగ్ కేంద్రాల బయట ఓటర్లకు ఎన్‌డిఏ కూటమికి ఓటు వేస్తే రాష్ట్ర అభివృద్ధి కొనసాగించడం చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని ఓటర్లకు అవగాహన కల్పించారు. నియోజకవర్గంలో ప్రతి పోలింగ్ కేంద్రంను సందర్శించి ఓటర్లతో ముఖాముఖిగా ప్రత్యేకించి మాట్లాడారు.. ఈ సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపిస్తున్నట్లు ఆమె మీడియా సమావేశంలో వెల్లడించారు. అనంతరం ఓటు హాక్కును వినియోగించుకునేందుకు పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హాక్కును వినియోగించుకోని పలువురు మహిళలకు ఆదర్శంగా నిలిచారు.

## పిఎన్ బాబు పై దాడిని ఖండించిన బీఎస్పీ అభ్యర్థి రాముడు



**బేతంచెర్ల,మే13,ప్రభాతవార్త:** డోన్ నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసిన పిఎన్ బాబు పై వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుగ్గన రాజేంద్రనాథ్ అతని అనుచరులు వాహనం పై దాడిచేసి హేళనగా మాట్లాడడం అమానుషమని బీఎస్పీ అభ్యర్థి రాముడు అన్నారు. సోమవారం స్వగ్రామం నందు ఓటు వినియోగించుకున్న రాముడు పిఎన్ బాబు పై దాడి జరిగిన విషయం పై మాట్లాడుతూ 18వ లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్న దళితులు ప్రజాస్వామ్యంలో పోటీ చేసేందుకు అర్హులు కాదా అని ఆయన ప్రశ్నించారు. ఏఎస్పీ హోదాలో పదవి విరమణ చెందిన పి.ఎన్. బాబు స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తే మంత్రి ఆయన పట్ల హేళనగా మాట్లాడుతూ కులం పేరుతో దూషించి అనుచరులతో ఆయన వాహనం పై దాడి చేయించడం హేయమైన చర్య అని ఆయన అన్నారు. నిందితుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మండలంలో 82శాతం పోలింగ్



**చాగలమర్రి,మే13,ప్రభాతవార్త:** మండలంలో సోమవారం జరిగిన శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ముగిశాయి. పోలింగ్ ఉదయం 7గంటలకు ప్రారంభం కావడంతో 6.30గంటలకే మహిళలు, యువకులు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. మండలంలోని కొన్ని పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు కొంతమేర మొరాయించడంతో పోలింగ్ గంట ఆలస్యంగా ప్రారంభమైంది. ఉదయం 9గంటల వరకు పోలింగ్ మందకొడిగా సాగినా 9 తరువాత పోలింగ్ క్రమంగా పుంజుకుంది. సాయంత్రం 6గంటలు దాటిన తరువాత కూడా పట్టణంలోని కొన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు అధిక సంఖ్యలో ఉండడంతో పోలింగ్ సమయాన్ని అధికారులు పెంచడం జరిగింది. కొన్ని కేంద్రాల వద్ద కనీస వసతులు లేక మహిళలు, వృద్దులు కొంతమేర ఇబ్బందిపడ్డారు. సాయంత్రం వైసీపీ నాయకులు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేంద్రం వద్ద ఓటర్లను ప్రభావితం చేస్తున్నారన్న సమాచారం అందుకున్న ఆళ్లగడ్డ అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖిలప్రియ పోలింగ్ కేంద్రం వద్దకు చేరుకున్నారు. అక్కడ కొంతమేర ఉద్రిక్తత వాతావరణం ఏర్పడి వైసీపీ నాయకులు బూత్‌ల వద్ద నుంచి పంపించడంతో ఆమె కూడా వెనుదిరిగి స్థానిక ఆర్‌సీఎం గుడిబడి వద్ద 6గంటల తరువాత జరుగుతున్న పోలింగ్ సరళిని ఆమె పరిశీలించారు. అలాగే స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వద్ద కూడా పోలింగ్‌ను పరిశీలించారు. ఈ ఎన్నికల్లో ఆళ్లగడ్డ డీఎస్పీ షర్ఫుద్దీన్, సీఐ ఆదేశాల మేరకు ఎస్ఐ రమణయ్య ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడడం జరిగింది. ఈ ఎన్నికల్లో చెదురుమదురు సంఘటనలు మినహా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

## రూ.1,86,000 నగదు సీజ్..

**ఎమ్మిగనూరు క్రైం, మే 04 ప్రభాతవార్త:**

జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, సెబ్ అడిషనల్ ఎస్పీ నాగరాజు, ఎన్ఫోర్స్‌మెంట్ సూపరి ంటెండెంట్ రవికుమార్ ఆదేశాల మేరకు జరిపిన దాడులలో ఎమ్మిగనూరు పట్టణ పరిధిలోని ఫైర్ స్టేషన్ వద్ద ఏలాంటి పత్రాలు లేకుండా నగదు తీసుకెళ్తున్న వెంకటాపురం గ్రామానికి చెందిన పి.ఆంజినేయులు వద్ద నుంచి రూ.1,86,000లు సీజ్ చేసినట్లు సెబ్ సిఐ భార్గవ రెడ్డి, ఎస్ఎస్‌టి టీం మధుబాబు, వరప్రసాద్‌లు తెలిపారు. ఈ దాడుల్లో సెబ్ ఎస్ఐ సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుల్ గౌస్ రబ్బాని, కానిస్టేబుల్స్ భరత్, నరసింహ రెడ్డిలు పాల్గొన్నారు. ప్రజలు అక్రమ మద్యం, నగదు పంపిణీ గురించి సెల్:9440902579 నెంబర్‌కు ఫీర్యాదు చేయాలని, ఫీర్యాదు చేసిన వారి పేర్లు గోప్యంగా ఉంచి అక్రమ మద్యం, నగదు పంపిణికి అడ్డుకట్టువేస్తామని తెలిపారు.

# ప్రశాతంగా ముగిసిన పోలింగ్





**పెద్దకడుబూరు,మే 13,ప్రభాతవార్త :** సోమవారం జరిగిన అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికలు పెద్దకడుబూరు మండలంలో ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు ఓటర్లు పోలింగ్ కేంద్రాల్లో బారులు తీరుతూ కనిపించారు. మద్యాహ్నం మాత్రం కాస్త పలుచగా ఉన్న ఓటర్లు సాయంత్రం పోలింగ్ కేంద్రాలకు భారీగా తరలివచ్చారు. మహిళల్లో ఓటర్ చైతన్యం వెల్లువిరిసింది. పోలింగ్ కేంద్రాల దగ్గర ఉదయం 7గంటల నుండి మహిళలు భారీస్థాయిలో బారులు తీరారు. అక్కడక్కడ ఈవిఎంలు మొరాయించడంతో కొంతసేపు ఓటు మందకోడిగా సాగింది. చిన్నకడుబూరు గ్రామంలో ఎన్నికల సిబ్బంది భోజనం కోసం ఏకంగా పోలింగ్‌ను కొంతసేపు బంద్ చేశారు. దీంతో అక్కడికి వచ్చిన ఓటర్లు చేసేదేమీ లేక కింద కూర్చుని ఓటు కోసం పడిగాపులు కాచారు. ఈ విషయాన్ని విలేకర్లు సిబ్బందిని ప్రశ్నించగా స్టాఫ్ కొంత తక్కువగా ఉన్నందున పోలింగ్ బంద్ చేశామని సమాదానం ఇచ్చారు. కొంతసేపటికి సిబ్బంది వెంటనే పోలింగ్ ప్రారంభించారు. పోలింగ్ కేంద్రాల దగ్గరికి వికలాంగులు,వృద్దులు కూడా ఓటు వేసేందుకు ఉత్సాహం చూపించారు. ఉదయమే ప్రధాన పార్టీ నాయకులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాయంత్రం 6గంటలకు మండలంలో 71శాతం పోలింగ్ నమోదైంది. 6గంటల వరకు పోలింగ్ కేంద్రానికి వచ్చిన వారికి సమయం ముగిసినా స్లిప్పులు ఇచ్చి లైన్‌లో ఉన్న ప్రతిఒక్కరికి ఓటు హక్కు కల్పించారు. కేంద్రాల్లో ఓటర్లకు కనీస సౌకర్యాలు కల్పించలేదని ఎన్నికల అధికారులపై ఓటర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దకడుబూరు పోలింగ్ కేంద్రాల్లో ఇరుకు రూములు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయకపోవడంతో మహిళా ఓటర్లు తీవ్ర ఇబ్బందులు పడ్డామని వాపోయారు. గెలుపు ఓటములపై ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి అల్లరి లేకుండా మండలంలో పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## క్షేత్ర సుందరికరణలో విస్తృతంగా మొక్కలు



**శ్రీశైలంప్రాజెక్టు,మే13,ప్రభాతవార్త :** శ్రీశైల క్షేత్రంలో పర్యావరణ పరిరక్షణకు మరియు క్షే త్రపరిదిలో ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించేందుకు క్షేత్రంలో సుందరికరణలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టబడింది. అదే విధంగా దేవస్థానం ఉధ్యానవనాలలో, ఆలయ ప్రాంగణములోని పలు చోట్ల సుందరికరణ మొక ్కలు నాటబడ్డాయి. ఇందులో బాగంగా సోమవారంనాడు ఆల యం ప్రాంగణంలోని శ్రీగోకులం వద్ద ఈఓ పెద్దిరాజు దంపతులు జమ్మి,బిల్వం, మొదలైన దేవతా వృక్షాలను నాటారు.ఈ సందర్భంగా ఈఓ మాట్లడుతూ నాటిన చెట్ల సంరక్షణపట్ల కూడా ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని ఉద్యానవన అదికారులను ఆదేశించారు.క్రమం తప్పకుండా మొక్కలకు నీళ్ల పోస్తుండాలన్నారు.అదే విధంగా క్షేత్రంలో మరింత ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పించేందుకు అనువైన చోట్ల మరిన్ని బిల్వం,కదబం,ఉసిరి,మేడి,తదితర దేవతా మొక్కలను నాటాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ బి.మల్లికార్జునరెడ్డి,ప్రజాసంబందాల ఆధికారి టి.శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

## ఓటు వజ్రాయుధం..



**పత్తికొండ,మే 13,ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఓ వజ్రాయుధమని మాజీ మండల కోఆప్షన్ మెంబర్ జి ఇబ్రహీం అన్నారు. సోమవారం 16వ వార్డు మండల పరిషత్ సమావేశ భవనం నందు మాజీ మండల కోఆప్షన్‌మెంబర్ ఇబ్రహీం,మెడికల్ విద్యార్థిని ఎస్‌ఎం పర్వీన్‌లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గత ఎన్నికల కంటే ఈ ఎన్నికల్లో ఓటర్లు అధికంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని ఇది శుభపరిణామమన్నారు.

## ఓటు హక్కు వజ్రాయుధం..



**హొళగుంద,మే 13,ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఓ వజ్రాయుధంలాంటిందని ఆలూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్రగౌడ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని చిన్నహ్యాట పంచాయతీలోని బిజి హళ్లి,పెద్దహ్యాట బూత్ నంబర్ 32 నందు వీరభద్రగౌడ్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈయనతో పాటు తనయుడు గిరిమల్లేష్‌గౌడ్,బికె వీరేష్,మల్లికార్జున తదితరులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. సోమవారం జరిగిన పోలింగ్ చూస్తే ప్రజలు ఎక్కువగా టిడిపి వైపే మొగ్గుచూపారన్నారు. ఉదయాన్నే పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు పెద్దఎత్తున తరలివచ్చారన్నారు. రాష్ట్ర ప్రజలు కూడా మార్పు కోరుకుంటున్నారని ఇది ఒక శుభపరిణామమని అన్నారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసిన ప్రతిఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

## ఓటుకు నోటు..ఎవరికి తెచ్చును చేటు..?

– పలుచోట్ల ఇరు పార్టీలపై ఓటర్లు విమర్శలు

– పంపిణీలో మధ్యవర్తులే దోచుకు తిన్నారని నిప్పులు చెరిగిన ఓటర్లు

**పత్తికొండ,మే 13,ప్రభాతవార్త :** పత్తికొండ నియోజకవర్గంలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రధాన పార్టీలు గెలుపు కోసం పరుగులు తీశాయి. పోలింగ్ చివరి రెండురోజుల్లో నానా హైరానా పడ్డారు. పత్తికొండలో ఓటుకు నోటు అంటూ ఓటర్లను తీవ్రంగా ప్రలోభాలకు లోను చేసినట్లు బహిరంగ ఆరోపణలున్నాయి. ఈ నోట్ల పంపిణీలో జరిగిన పలు అవకతవకలు ఏ పార్టీకి చేటు తెస్తుందోనని విశ్లేషకులు చెబుతున్నారు. ఓటుకు నోటు అంటూ ఆయా పార్టీల మధ్యవర్తుల ద్వారా చేపట్టిన పంపిణీలో పూర్తి గోల్‌మాల్ జరిగినట్లు తెలుస్తుంది. దొరికినంత ఇప్పుడే దోచుకుని దాచుకో అన్న నినాదంగా ఆయా పార్టీలు ఏర్పాటు చేసుకున్న మధ్యవర్తులు వారి వారి జేబులు నింపేసుకున్నారన్న తీవ్ర విమర్శలు జనాల్లో వెల్లువెత్తాయి. దీంతో మధ్యవర్తులు చేసిన గోల్‌మాల్‌పై ఆయా పార్టీల అధినేతలు తలలు పట్టుకున్నారు. ఓట్ల మెజారిటీపై వారి మనస్సుల్లో ప్రశ్నార్థకంగా నెలకొన్నట్లు విశ్లేషకులు చెప్పకనే చెబుతున్నారు. టిడిపి చేపట్టిన ప్రలోబాల్లో జరిగిన గోల్‌మాల్ గందరగోళంపై మహిళలు దుమ్మెత్తి పోస్తున్నారు. పలుచోట్ల నేతలపై తీవ్ర విమర్శలను గుప్పిస్తున్నారు. వివిధ ప్రాంతాల నుండి తమ సొంత ప్రాంతాలకు టిడిపిపై అభిమానంతో ఓటు వేసేందుకు సొంత ఖర్చులను పెట్టుకుని వచ్చామని యువకులు,మహిళలు చెబుతున్నారు. అటువంటి వారిని కూడా పట్టించుకోలేదన్న ఆరోపణలు ఆ పార్టీపై వెల్లువెత్తాయి. ఆయా పార్టీలు చేపట్టిన ప్రలోబాల పర్వాలు,ఇందులో జరిగిన గోల్‌మాల్ ఏ పార్టీకి మంట పుట్టిస్తుందో అంటూ రచ్చబండలో చర్చలు మొదలయ్యాయి.

## వెండి రధోత్సవంలో శ్రీస్వామిఅమ్మవార్లు



**శ్రీశైలంప్రాజెక్టు,మే13,ప్రభాతవార్త :** శ్రీశైలక్షేత్రంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లకు సోమవారసేవలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.రాత్రి ఉభయదేవాలయ ప్రాంగణంలోని పురాతన మండపంలో సా ్వమిఅమ్మవార్ల ఉత్స వమూర్తులకు సహస్రదీపార్చన జరిపారు.ముందుగా ఉత్స వరులకు ప్రత్యేక అర్చనలు,హరతి పూజలు జరిపి తదుపరి వెయ్యి దీపాలు వెలిగించి దీపార్చన నిర్వహించారు.అనంతరం ఉభయదేవాలయ ప్రాంగణంలో స్వామిఅమ్మవార్లకు వెండిరధోత్స వ సేవ జరిపారు.మల్లన్నకు అత్యంత ప్రీతికరమైన రోజుగా భావించే సోమవారం స్వామిఅమ్మవార్లకు శాస్త్రబద్దంగా దీపార్చన, వెండిరధసేవలు నిర్వహించడం ఆనవాయితి.ఈ కార్యక్రమంలో దేవస్థానం అదికారులు,అర్చకస్వాములు,వేద,ఆగమ పండింతులు పాల్గోనా ్నరు.

## ఓటు హాక్కను వినియోగించుకున్న హిజ్రాలు



**నందికొట్కూరు,మే 13,ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్ని కల సందర్భంగా పట్టణంలోని జిల్లా పరిషత్ బాలి కోన్నత పాఠశాల 64వ పోలింగ్ కేంద్రంలో హిజ్రాలు తమ ఓటు హాక్కును వినియోగించుకున్నారు.

## నందికొట్కూరులో భారీ పోలింగ్



**నందికొట్కూరు,మే 13,ప్రభాతవార్త::** సార్వత్రిక ఎన్నికల్లో ఎన్నడు లేని విధంగా నందికొట్కూరులో సాయంత్రం ఆరు గంటల వరకు 73.10 శాతం ఓటింగ్ జరగినట్లుగా ఎన్నికల అధికారులు తెలిపారు. సోమవారం ఉదయం ఏడు గంటలకే ఓటర్లు బారులు తీరారు. ప్రారంభంలో 64వ కేంద్రంలో మిషన్ మొరాయించిన అనంతరం సాఫీగా పోలింగ్ జరిగింది. నియోజకవర్గంలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి భంధోబస్త ఏరా ్పటు చేశారు. నియోజకవర్గంలో మొత్తం ఓట్లు 2,18,047 ఉండగా అందులో పురుషులు 1,06,689, స్త్రీలు 1,11,340. ఇతరులు 18, పోటీలో ఒత్తం 18 మంది బరిలో ఉన్నారు. 80 శాతం పైగా ఓటింగ్ జరగు వచ్చునని అధికారులు తెలిపారు.

## ఆలూరు నియోజకవర్గంలో ప్రశాంతంగా పోలింగ్

:- 70.25శాతం నమోదైన పోలింగ్

:- కొన్నిచోట్ల ఈవిఎంలు మొరాయించడంతో రాత్రి వరకు కొనసాగిన పోలింగ్



**ఆలూరు,మే 13,ప్రభాతవార్త :** ఆలూరులో నియోజకవర్గంలోని ఆలూరు,హొళగుంద, చిప్పగిరి,దేవనకొండ,ఆస్పరి,హాలహర్వి మండలాల్లో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. నియోజకవర్గంలోని కొన్ని పోలింగ్ కేంద్రాల్లో ఈవిఎంలు మొరాయించడంతో ఆలస్యంగా పోలింగ్ ప్రారంభించారు. ఉదయం 6గంటలకు ప్రారంభమైన పోలింగ్ మద్యాహ్నం వరకు నెమ్మదిగా సాగిన పోలింగ్ సాయంత్రం 4గంటల నుండి పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు పెద్దసంఖ్యలో తరలివచ్చి క్యూలో నిలబడ్డారు. సాయంత్రం 6గంటల వరకు 70.25శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారి రామునాయక్ తెలిపారు.

## నీవు ఓటు వేశావని బయటికి పంపారు..
## చాలెంజ్ ఓటు వేశాను..



**మద్దికెర,మే 13,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలో 29.30పోలింగ్ కేంద్రాలలో మీరు అప్పుడే ఓటు వేశారని ఎన్నికల అధికారి బయటకు పంపడం జరిగిందని గ్రామానికి చెందిన కాలువ లక్ష్మిదేవి,కొమ్మి రామాంజి అనే ఓటర్లు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం వారు మాట్లాడుతూ ఓటు వేయడానికి మద్యాహ్నం వెళ్లగా మీ పేర్ల మీద ఉన్నటువంటి ఓటు అప్పటికే నమోదైంది కావున మీరు బయటికి వెళ్లండి అని పంపించారు. లబోదిబోమంటూ బయటకు వచ్చి మా ఓటు ఏ విధంగా ఎవరు వినియోగించుకున్నారని అక్కడ ఉన్నటువంటి కొందరిని అడుగగా అక్కడ గందరగోళ వాతావరణం సృష్టించడంతో పోలీసులు జోక్యం చేసుకుని మహిళ అయినందుకు నాకు ఉన్న ఓటు హక్కును చాలెంజ్ ఓటు ద్వారా వేయించడం జరిగిందని ఆ మహిళ తెలుపగా రామాంజి అనే ఓటరును పదే పదే తిప్పించుకుని ఐదు గంటల తర్వాత రమ్మని చెప్పడంతో అప్పుడు ఒరిజినల్ ఓటరు ఐడి వివరాలు నా ఓటు స్లిప్ ద్వారా చాలెంజ్ ఓటును వినియోగించుకున్నానని అన్నారు. అలాగే రామ్‌నగర్‌లో దోనే కంటి సుజాత,బండారు నెట్టికంటయ్య అనే ఓటర్లు బ్రతికి ఉన్నప్పటికీ మా ఓటును ఎవరు తొలగించారంటూ ఎన్నికల అధికారులను ప్రశ్నించారు.

## వాన రాకతో ....
## పోలింగ్ కేంద్రాలు అతలాకుతలం..

–కేంద్రాల ముందు నిలిచిన వర్షపు నీరు..కింద పడిన సామియానాలు..



**కోసిగి, మే 13, ప్రభాతవార్త :** సోమవారం జరిగిన పోలింగ్‌కు సంబంధించి ఓటర్లు కాస్తా ఇబ్బందులకు గురయ్యారు..ఆదివారం రాత్రి కురిసిన అకాల వర్షానికి పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల కోసం వేసిన సామియానాలు కిందికి పడిపోయాయి.. అలాగే పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేసిన కేంద్రాల వద్ద వర్షపు నీరు చేరడంతో ఓటర్లు అందులో నుండి నడవలేక ఇబ్బందులు పడ్డారు.. అలాగే కొన్ని పోలింగ్ బూత్‌లలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో పాటు అపరిశుభ్రంగా ఉండడంతో పోలింగ్ అధికారులు అసహనం వ్యక్తం చేసారు..కాగా ఇందుకు సంబంధించి కోసిగి పోలింగ్ అధికారి మాత్రం తనకేమి పట్టనట్లు వ్యవహరించడంతో అధికారులు, ఓటర్లు ఆగ్రహం వ్యక్తం చేసారు.. నిలిచి ఉన ్న నీటిలో నుండే ఇబ్బందులు పడుతూ వెళ్లి ఓటును వేసారు..కింద పడిన సామియాను తీయకపోవడంతో ఓటర్లు లోపలికి వెళ్లేందుకు ఇబ్బందులు పడ్డారు.. ఏది ఏమైనా కోసిగిలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లకు సంబందించిన కేంద్రాల నిర్వహణ మాత్రం అస్తవ్యస్థంగా మారిందని చెప్పవచ్చు..

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్



**పత్తికొండ,మే 13,ప్రభాతవార్త :** పత్తికొండ నియోజకవర్గంలో పత్తికొండ,మద్దికెర,తుగ్గలి,కృష్ణగిరి,వెల్దుర్తి మండలాల్లో సోమవారం నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7గంటలకే ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోలింగ్ బూత్‌ల వద్ద బారులు తీరారు. ప్రజలు ఉదయం 7గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తెదేపా అసెంబ్లీ అభ్యర్ది కెఇ శ్యాంబాబు,వైకాపా అసెంబ్లీ అభ్యర్ది శ్రీదేవి,ఇండియా కూటమి అభ్యర్థి రామచంద్ర య్య,సూర్య మధుబాబులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాయంత్రం 6గంటలలోపు క్యూలో నిల్చున్న వారందరికి ఓటు హక్కును కల్పించారు. పత్తికొండ నియోజకవర్గంలో సాయంత్రం 6గంటల వరకు 75.60శాతం ఓటింగ్ జరిగినట్లు అధికారులు తెలిపారు. అలాగే మండల పరిధిలోని హోసూరు,పందికోన గ్రామాల్లో చిన్నచిన్న ఘర్షణలు మినహా అన్నిచోట్ల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. నియోజకవర్గంలో మొత్తం 255పోలింగ్ బూత్‌లు ఉండగా ప్రజలు ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలీస్ సిబ్బంది తక్కువగా ఉన్నా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ గట్టిబందోబస్తు నిర్వహించారు. అయితే అక్కడక్కడ చిన్నచిన్న గొడవలు జరిగినట్లు సమాచారం.

## అధిక శాతం ఓటింగ్ ఎంతో సంతోషకరం

:- రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ రేలంపాడు వెంకటేశ్వర్లు



**మద్దికెర,మే 13,ప్రభాతవార్త :** అధిక శాతం ఓటింగ్ ఎంతో సంతోషకరమని రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ రేలంపాడు వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ మద్దికెరలోని ఎస్‌సి కాలనీలో ఆది ఆంధ్ర స్కూల్ నందు 35వ బూత్ నందు 89.8,36వ బూత్ నందు 88.3,37వ బూత్ నందు 81.3 శాతం అత్యధికంగా ఓటు హక్కును వినియోగించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ బూత్‌లలో పురుషులు,మహిళలు,వృద్దులు,వికలాంగులు వారి యొక్క ఓటు హక్కును 80శాతంపైగా వినియోగించుకుని భారతదేశ ప్రజాస్వామ్యానికి ఓటు ఎంతో విలువైందోనని చాటిచెప్పారన్నారు. ఇందులో బండారు అంజి,గద్దల అంజి,గంధం చంద్ర,గద్దల ప్రసాద్,బండారి సురేష్,మధు,హరిప్రసాద్,రాజు,ప్రవీణ్,నవీన్,రాజేంద్ర,పారా హరి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసుబ్రహ్మణ్య స్వామివారికి విశేష అభిషేకం



**శ్రీశైలంప్రాజెక్టు,మే13,ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రంలో లోక కలా ్యణం కొసం షష్టిని పురస్కరించుకోని దేవస్థానం బుదువారంనాడు ఉదయం ఆలయప్రాం గణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వావి ు(కుమారస్వామి) వారికి విశేషపూజలను నిర్వహి ంచడం జరిగింది .ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం,షష్టి తిధి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్య స్వామివారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా(సర్కారిసేవగా )నిర్వహించబడింది. కాగా కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోక కలా ్యణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉధ్యోగ, వ్యాపార,వ్యవహారాలలో అటుపోట్లు తోలగిపోయి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి.ఈ అబిషే కానికి ముందుగా దేశం శాంతిసౌబాగ్యలతో విలసిల్లాలని,ప్రకృతివైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని,జనులకు ఆయూరారోగ్యాలు,అన్ని సామా జిక వర్గాలు ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణ పతిపూజ జరిపి అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకం,సుబ్రహ్మణ్యఅష్టోత్తరము చేసిన అనం తరం సుబ్రహ్మణ్యస్తోత్రము పారాయణలు చేసారు.అదే విధంగా స్వామివారికి అభిషేకంతో పంచామృ తాలతోనూ,వివిధ పళ్ల రసాలతోచేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

## పోలింగ్ బూత్‌లోనే ఓటరు మృతి

**మాధవరం(మంత్రాలయం),మే 13,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామంలోని పోలింగ్ బూత్‌లోనే ఓటరు మృతి చెందిన సోమవారం చోటు చేసుకుంది.వివరాల మేరకు గ్రామానికి చెందిన నాగలదిన్నె ఈరన్న(60) అనే ఓటరు తన ఓటును వినియోగించుకోవడానికి గ్రామంలోని 53వ పోలింగ్ బూత్‌లోకి వెళ్ళాడు.తన రెండు ఓట్లను వినియోగించుకొని బయటకు వస్తుండగా ఒక్కసారిగా పోలింగ్ బూత్‌లోనే కుప్పకూలిపోయాడు.అధికారులు గమనించి ఆసుపత్రికి తరలించడానికి ప్రయత్నించగా అప్పటికే ఓటరు మృతి చెందినట్లు గుర్తించారు.అయితే ఈరన్న గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ నీరసంతోనే పోలింగ్ బూత్‌కు వచ్చినట్లు తెలిసింది.ఈరన్న అనారోగ్యంతోనే మృతి చెందినట్లు అధికారులు తెలియజేశారు.

## పారుమంచాలలో ఓటు వేసిన జడ్పీటిసి



**జూపాడుబంగ్లా,మే 13,ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికల్లో మండల జడ్పీటిసి మెంబర్ పోచా జగదీశ్వర్‌రెడ్డి పారుంచాలలో తన ఓటు హాక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతు వైసిపి అభ్యర్థి డా.ధార సుధీర్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

# ఓటు హక్కును వినియోగించుకునేందుకు బారులు తీరిన జనం



**ఆత్మకూరు మే13,ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికల్లో ఐదు సంవత్సరాల తర్వాత ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడు తమ హక్కును వినియోగించుకునేందుకు గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన జనం అని చెప్పవచ్చు. శ్రీశైలం నియోజకవర్గంలో మొత్తం 1,96,116మంది ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటర్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. సోమవారం శ్రీశైలం నియోజకవర్గంలో జరిగిన 276 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినప్పటికి మరికొన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఈవిఎంలు మొరాయించడంతో ఓటింగ్ శాతం కాస్తా ఆలస్యంగా కొనసాగింది. రాత్రి 10గంటల వరకు ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ముందుకు వెళ్లారు. నియోజకవర్గ ఎంఎల్ఏ అభ్యర్థులుగా బరిలో నిలచిన ఇరుపార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కలసి ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లారు. శ్రీశైలం నియోజకవర్గం టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డి తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వెలుగోడు మండలంలోని వేల్పనూరు గ్రామంలో ఆయన సతిమణి బుడ్డా శైలజమ్మతో పాటు కూతురు మేఘన రెడ్డి, దివంగత మాజీ శాసనసభ్యులు బుడ్డా సీతరామిరెడ్డి కూమార్తె వైష్ణవిరెడ్డితో పాటు కుటుంబ సభ్యులతో కలసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. వైసిపి అభ్యర్థి శిల్పా చక్రపాణిరెడ్డి మార్కెట్‌యార్డులో పోలింగ్ బూత్‌లో ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఆయన కుమారుడు శిల్పా కార్తీక్‌రెడ్డి శిల్పా చక్రఫాణిరెడ్డి సతిమణి బాగ్యలక్ష్మి, కోడలు అందరు కలసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరితో పాటు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా, కోఆప్షన్ సభ్యులు ఎంఎ రషీద్, మండల ఎంపిపి నల్లకాల్వ తిరుపాలమ్మ, జడ్‌పిటిసి శివశంకర్‌రెడ్డి, టిడిపి మండల నాయకులు శివప్రసాద్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు జట్టి.వేణుగోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాషతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పట్టణంలో పలువురు ప్రముఖులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు



తీరారు. మరికొన్ని పోలింగ్ కేంద్రాల వద్ద చిన్నపాటి ఘర్షణ వాతవరణం నెలకొవడంతో పోలీసులు రాకతో ఆ చిన్నపాటి ఘర్షణలు సర్దుమనుగాయి. భారీ పోలీసు బలగాల బందోబస్తూ ఆధ్వర్యంలో పర్యవేక్షణపై గట్టిగా భద్రతను కల్పించడంతో కొన్ని చోట్ల ఎలాంటి వివాదస్పదాలు జరగలేదు. అమలాపురం పోలింగ్ కేంద్రంలో ఈవిఎంలు మొరాయించడంతో ఓటర్లు సాయంకాలం సమయంలో అత్యధికంగా పోలింగ్ కేంద్రం వద్ద నిలిచారు. ఆత్మకూరు డిఎస్పీ శ్రీనివాసరావు పర్యవేక్షణలో గట్టి భద్రత ఏర్పాటు చేయడంతో ఆత్మకూరు అర్బన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మినారాయణ, ఆత్మకూరు రూరల్ సిఐ నాగభూషన్, ఎస్ఐ వెంకటనారాయణిరెడ్డిల ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు పర్యవేక్షణ కొనసాగించారు.

# పోలింగు ప్రశాంతము జిల్లాలో 80 శాతము పోల్

**నంద్యాల, మే 13,ప్రభాతవార్తప్రతినిధి :** సార్వత్రికలో ఎన్నికల్లో బాగంగా దేశ వ్యాప్తంగా నాల్గవ విడత పోలింగు సోమవారము నిర్వహించారు.ఇందులో ఎపిలో పార్లమెంటుతో పాటు అసెంబ్లీకి ఎన్నికలను నిర్వహించారు.ఇందులో బాగంగా నంద్యాల జిల్లా వ్యాప్తంగా చెదురుముదురు సంఘటనలు మినహా పోలింగు ప్రశాంతము జరిగింది. రాత్రి 7.30నిమిషాల వరకు జిల్లాలో సుమారు 80శాతము పోల్ అయింది. అయితే 8గంటు దాటిని కూడా ఓటర్లు క్యూలైను ఉండటముతో సిబ్బంది వారికి ఓటు వేయాడానికి అవకాశము కల్పించారు.దీనికి తోడు సాయంత్రము జిల్లా వా ్యప్తంగా ఉరుములు మెరుపులతో కూడిన బారీ వర్షము కురిసింది. దీనితో అరగంటల పాటు పోలింగు అంతరాయము కలిగింది. వర్షము అగిన పిదప యాదావిది జిల్లా వ్యాప్తంగా పోలింగు జరుగుతునే ఉంది. అయితే జిల్లా కేంద్రము పోలీసులకు యంయల్ఎ శిల్పా రవికి స్వల్ప వాగ్వివాదము జరిగింది. అలాగే నంద్యాల మండలంలోని పెద్ద కొట్టాల్లో స్వల్ప ఘర్షణ చోటు చేసుకుంది.అలాగే ఆళ్లగడ్డ నియోజక వర్గంలోని రుద్రవరము గ్రామంలో వైసిపి తెలుగు దేశం కార్యరక్తల మద్య ఘర్షణ చోటు చేసుకుంది అక్కడే ఉన్న యంయల్ఎ గంగుల నాని అతని సోదరులతో తెలుగు దేశంవర్గాలు ఘర్షణకు దిగారు ఈ లోగా పోలీసులు రంగ ప్రవేషము చేయడము పరిస్థితి సద్దు మనిగింది.అలాగే కోవెలకుంట్ల మండలంలోని సొదరదిన్నె గ్రామంలో క్యూలైనుతో నిలబడ్డ వుశేనమ్మఅనే మహిల సొమ్మసిల్లి పోయిన సంఘటన చోటు చేసుకుంది, అలాగే నంద్యాల స్వతంత్రము అభ్యర్థి



జనరల్ ఏజెంటును సిఐ బయటకు నెట్టడముతో కొంత సేపు వాగ్వివాదము జరిగింది.మొత ్తం స్వల్ప సంఘటనలు మినహా పోలింగు ప్రశాంతముగా జరిగింది. ఉదయం 7గంటలకే జిల్లాలోని అన్న నియోజక వర్గాల్లో ఓటర్లు బారులు తీరారు. మద్యహ్నాము ఎండ వేడిన తట్టుకుని కూడా ఓటరు వేయడానికి అసక్తి చూపారు. అయితే తిరగి 3గంటల నుండి ఓటర్లు పోలింగు స్టేషన్‌లకు చేరుకుని ఓటు వేయడానికి వచ్చ క్యూలో నిలబడ్డారు రాత్రి 8గంగలు దాటిని కూడా క్యూలో నిలబడి ఓటు వేశారు. జిల్లా వ్యాప్తంగా రాత్రి 8 గంటలకు 82శాతము పోలింగు నమోదు అయింది.అయితే పోలింగు ఇంఆకా కొనసాగుతునే ఉందని అయా నియో.జక వర్గాల అర్ఓలు చెప్పారు.

# ఓటును వినియోగించుకున్న శిల్పా కుటుంబం-మా గెలుపు తథ్యం



**నంద్యాల క్రైం, మే 13, ప్రభాతవార్తః** జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సా ్రర్‌సీపీ పార్టీ విజయం తథ్యమని నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం జరిగిన ఎన్నికల్లో కుటుంబ సభ్యులు శిల్పా మోహన్‌రెడ్డి ఆయన సతీమణి రమాదేవి, కుమార్తె శిల్పా, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి ఆయన సతీమణి నాగినిరెడ్డితో కలిసి సంజీవనగర్‌లోని రామకృష్ణ హైస్కూల్‌లో తమ ఓట్లను వినియోగించుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే విజయకేతానికి సోపానాలు అన్నారు. వైఎస్సా ్రర్ ప్రభుత్వం పేదలకు చేసిన మంచి పథకాలే మరోసారి వైఎస్సార్ పార్టీ విజయానికి నాంది పలుకుతుందన్నారు. రాష్ట్రంలో వైఎస్సా ్రర్‌సీపీ పార్టీ విజయడంఖా మోగించడం తథ్యమని 175కు 175 సీట్లు గెలపు తథ్యమని స్పష్టం చేశారు. వృద్ధులు, మహిళలు బారులుగా తీరి ప్రభుత్వం మంచి పనులకు ఓటు వేయడానికి సిద్ధంగా వెళ్లారన్నారు. ప్రశాంతవాతావరణంలో తమ ఓటు హక్కును కుటుంబ సభ్యులం వినియోగించుకున్నామని తెలిపారు.

# భారీ వర్షానికి కోతకు గురయిన తారురోడ్డు

**- నాణ్యత లోపంతో నిర్మించిన కాంట్రాక్టర్**

**- వృధా అయిన ప్రభుత్వ నిధులు**

**:-కాంట్రాక్టర్‌పై చర్యలు చేపట్టాలంటున్న గ్రామ ప్రజలు**



**మంత్రాలయం,మే 13.ప్రభాతవార్త:** ప్రభుత్వ పనుల్లో నాణ్యత కొరవడింది.ఆఘమేఘాల మీద వేయించిన తారురోడ్డు రెండు నెలలైనా కాకముందే కోతకు గురయ్యింది.రోడ్డుపనులు చేసిన కాంట్రాక్టర్ పనుల్లో నాణ్యత కొరవడడంతోనే రోడ్డు కోతుకు గురయ్యిందని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.వివరాల మేరకు మండల పరిధిలోని సూగూరు గ్రామంనుండి బూదూరు, వి.తిమ్మాపురం,వగరూరు,జాలవాడి గ్రామం వరకు సుమారు 20 కి.మీ రోడ్డును రూ.2 కోట్లతో నిర్మించారు.అయితే రోడ్డు పక్కన నాణ్యమైన గరుసు,మట్టి కాకుండా ఎందుకు పనికిరాని తెల్లగరుసు వేసి కాంట్రాక్టర్ చేతులు దులుపుకున్నాడు.అయితే ఆదివారం రాత్రి మండలంలో భారీవర్షం కురిసింది.ఈ భారీ వర్షానికి మట్టి నాణ్యత లేకపోవడంతో వి.తిమ్మాపురం గ్రామం సమీపంలో ఒక్కసారిగా రోడ్డు మొత్తం కోతకు గురయ్యింది.తద్వారా ప్రభుత్వ నిధులు వృధా అయ్యాయి.ప్రస్తుతం మరోసారి వర్షం కురిస్తే రోడ్డుమొత్తం కొట్టుకుపోతుందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటకైనా అధికారులు స్పందించి కోతకు గురయిన రోడ్డుకు మరమ్మతులు చేయించి,కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకొని మరోసారి రోడ్డు కోతకు గురికాకుండా చూడాలనిప్రజలు,ప్రయాణికులు కోరుతున్నారు.

# శ్రీశైలంలో ప్రశాంతంగా పోలింగ్



**శ్రీశైలంప్రాజెక్టు,మే13,ప్రభాతవార్త :** శ్రీశైలం మండలంలో సోమవారంనాడు జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.మండలంలో మొత్తం ఓటర్ల సంఖ్యా 23,051 ఉండగా వాటిని 27 బూతులు విభజించి పోలింగ్ నిర్వహించారు.పోలింగ్ అయిన ఓట్లల్లో 16,302 ఓట్లు పోల్ అయ్యాయి.ఉదయం పోలింగ్ ఈవియంలు సాంకేతిక లోపం తల్లేత్తిన నేపథ్యాంలో పోలింగ్ కొంతమేరకు మందకోడిగా కోనసాగింది.ఓటు వేసేందుకు కాలనీ ప్రజలు ఉదయంననే బారులు తీరారు.ఓటర్లు తమ ఓటు హక్కును వినిచేగించుకునేందుకు అసక్తిని కనబరిచారు.పోలింగ్ కేంద్రాల వద్ద అదికారులు ఓటర్లకు ఇబ్బందులు తలేత్తకుండా ఏర్పాట్లను చేసారు .అదే విధంగా పోలింగ్ బూతుల వద్ద ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా సుండిపెంట రెండవ పట్టణ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రమేష్‌కుమార్ ఆద్వర్యంలో టుటౌన్ ఎస్.ఐ గంగయ్య యాదవ్ సిబ్బందితో విధులు నిర్వహించారు.సాయంకాలం సమయంలో చాల వరకు కొందరు ఓటర్లు తమ ఓటు హక్కును వినియేగించుకునేందుకు పోలింగ్ బూతులకు రావాడానికి దూరంగా ఉన్నారు.ఈక్రమంలోనే సాయంత్రం 6గంటల సమయానికి మొత్తం 70.72/శాతం మేర పోలింగు జరిగింది.పోలింగు టైం ముగిసిన అనంతరం అయా భూతులతో ఉన్నా పోలింగ్ అధికారులు అన్నిపార్టిల ఏజేంట్ల సమక్షంలో ఈవియంలకు సీలు వేయడం జరిగింది.పోలింగ్ సమయంలో ఎటువంటి సంఘటనలు జరుగకుండా ప్రశాంతంగా ముగియండంతో ఊపిరి పీల్చుకున్నారు.

# మంత్రాలయంలో ప్రశాంతంగా పోలింగ్

**మంత్రాలయం,మే 13,ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగాయి.ఉదయం నుండే ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోవడానికి బారులు తీరారు. ముఖ్యంగా యువకులు,వృద్దులు,పురుషులు,స్త్రీలు అందరూ తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు.ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి కాచాపురంలో ఓటుహక్కును వినియోగించుకోగా టిడిపి ఎంఎల్ఏ అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి తమసొంత గ్రామమైన మాధవరంలో ఓటు వేశారు.అదేవిధంగా మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు మంత్రాలయంలో తమ ఓటును వేశారు.మండల పరిధిలోని కల్లుదేవకుంట గ్రామంలో సుమారు 70 సం.ల వృద్ధుడు నరసన్నగౌడ్ ఓటు హక్కును వినియోగించుకోవడానికి కాకపోవడంతో గ్రామానికి చెందిన కొందరు యువకులు తమ చేతులతో ఎత్తుకొని వచ్చి ఓటును వేయించారు.వాతావరణ ప్రభావంతో ఈవిఎంలు కొంతఆలస్యంగా పనిచేయడంతో కొంతసేపు ఓటింగ్ ప్రక్రియ మందకొడిగా సాగింది.మధ్యాహ్నం నుండి ఓటింగ్ సరళి ఊపందుకుంది.నియోజకవర్గంలో



ఎక్కడకూడా అవాంఛనీయ సంఘనటలు జరుగకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.అయితే ఈ సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు స్వచ్ఛందంగా తమ ఓటును అధిక సంఖ్యలో వినియోగించుకున్నారు.ఎన్నికల ప్రక్రియ విజయవంతం కావడంలో అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేయడంలో విజయవంతం అయినట్లు చెప్పవచ్చు.

# చెరుకులపాడులో ప్రశాంతంగా పోలింగ్

**--చెరుకులపాడులో ఓటేసిన పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి**



**వెల్దుర్తి,మే13,ప్రభాతవార్త :** మండలంలోని చెరుకులపాడు గ్రామంలో సోమవారం జరిగిన అసెంబ్లీ,లోక్‌సభ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెలే ్య కంగాటి శ్రీదేవి స్వగ్రామమైన చెరుకులపాడులోని పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తనతో పాటు రాష్ట్ర వైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి,కుటుంబసభ్యులందరు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా కంగాటిశ్రీదేవి మాట్లాడుతూ ఓటర్లు తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకున్నారన్నారు.ఓటు హక్కు స్ఫూర్తిని కలిగించిన పత్తికొండ నియోజకవర్గ మహిళలకు,వృద్దులకు,యువకులకు ప్రత్యేక అభినందనలు తెలుపుకుంటున్నామన్నారు.సార్వత్రిక ఎన్నికల సందర్భంగా పత్తికొండ నియోజకవర్గంలోని వెల్దుర్తి,క్రిష్ణగిరి,తుగ్గలి,మద్దికెర,పత్తికొండ మండలాల పరిధిలోని పోలింగ్ సరళిని ఆమె పరిశీలించారు.

# భారీ పోలీస్ భద్రత నడుమ ఎన్నికలు

**- ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు - జిల్లా ఎస్పీ**



**నంద్యాల క్రైం, మే 13, ప్రభాతవార్తః** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో భారీ భద్రత నడుమ ఎన్నికలు జరిగాయి. చెదురు ముదురు ఘటనలు మినహా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగాయి. ఎలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలుగా పోలీస్ భద్రతా ఏర్పాట్లను ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలిపారు. సోమవారం సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో డిఐజి ప్రశాంత్ కిశోర్‌తో కలిసి పలు ప్రాంతాల్లోని పోలింగ్ బూత్‌లను సందర్శించి పరిశీలించారు. ఎన్నికలు ప్రశాంతవాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకున్నామన్నారు. చెదురు ముదురు సంఘటనలు తప్ప ఎలాంటి ఘర్షణకు తావులేదని తెలిపారు. ముందుగా ఆళ్లగడ్డ సెగ్మెంట్‌లను సందర్శించి పరిశీలించారు. అనంతరం నంద్యాల్లోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ సెంటర్‌లను డిఐజితో కలిసి సందర్శించి ఓటింగ్ సరళిని పరిశీలించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో డిఎస్పీలు, సిఐలను ఎన్నికల భద్రత అధికారులుగా ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. అడుగడుగునా పోలింగ్ కేంద్రాల యందు సిఆర్‌పిఎఫ్‌తో పాటు లోకల్ పోలీసులను కూడ ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ఉదయం 7 గంటల ప్రాంతంలోనే ప్రారంభం అయిందని ఎన్నికలకు వచ్చే ఓటర్లను చెక్‌చేసి ఎన్నికల్లో పాల్గొనేందుకు అవకాశం ఇచ్చామని తెలిపారు. జిల్లాలో ఎలాంటి సంఘటనలకు చోటు ఇవ్వకుండా వందలాది మంది పోలీసులను, మఫ్టిపోలీసులు, ఎస్‌బి, సిఆర్‌పిఎఫ్‌తో పాటు సెంట్రల్ ఫోర్స్‌ను కూడ రంగంలోకి దించామని ఆయన తెలిపారు. అడుగడుగునా పోలీస్ కేంద్రాల యందు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ప్రశాంతవాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఎన్నికలు ముగిసే సమయానికి ఎలాంటి సంఘటనలు జరగలేదని ఆయన తెలిపారు. ఓటు హక్కు కలిగిన ప్రతిఒక్కరు తన ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు ఉన్నారు.

# బేతంచెర్లలో ఓటుహక్కు వినియోగించుకున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుగ్గన రాజేంద్రనాథ్

**బేతంచెర్ల,మే13,ప్రభాతవార్త:** డోన్ నియోజకవర్గం వైఎస్సా ్రర్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుగ్గన రాజేంద్రనాథ్ సోమవారం పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మెయిన్ నందు ఓటుహక్కును వినియోగించుకున్నాడు. పాఠశాల నందు 271 బూత్‌లో ఓటుహక్కును వినియోగించుకున్న బుగ్గన మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించడం జరిగింది. ప్రజానాడి తమ వైపే ఉందని నియోజకవర్గంతోపాటు రాష్ట్రంలో వైఎస్సా ్రర్‌సీపీ విజయం తథ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



# ప్రశాంతంగా పోలింగ్

**నందికొట్కూరుటౌన్, మే 13, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఎన్నికల్లో భాగంగా సోమవారం నందికొట్కూరులో జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఎన్నడూ లేని విధంగా ఓటర్లు ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా అధికా రులు ఏర్పాట్లు చేశారు. పోలింగ్ సరళిని అన్ని పార్టీల నాయకులు పరిశీలించారు. నంద్యాల పార్లమెంట్ తెదేపా ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గ తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి గిత్తా జయసూర్యలు మండలంలోని అల్లూరు గ్రామంలో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. నందికొట్కూరు పట్టణంలోని ఉర్దూ స్కూల్ పోలింగ్ స్టేషన్‌లో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధారా సుధీర్ ఓటు వేశారు. అదేవిధంగా నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే ఐజయ్య, అయన కుమారుడు చంద్రమౌళి పట్టణంలోని సాయిబాబపేట పాఠశాల కేంద్రంలో ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. నంద్యాల పార్లమెంట్ తెదేపా ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి గిత్తా జయసూర్యలు నందికొట్కూరు మున్సిపాలిటీతో పాటు పలు గ్రామాల్లో జరిగిన ఎన్నికల సరళిని పరిశీలించారు. అదేవిధంగా శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి, వైసీపీ అభ్యర్థి ధారా సుధీర్‌లు కూడా పోలింగ్ స్టేషన్లకు వెళ్లి పోలింగ్ సరళిని పరిశీలించారు. నందికొట్కూరు, మిడుతూరు మండలాల్లో సుమారు 80శాతం సమీపానికి ఓటింగ్ జరిగినట్లు సంబంధిత అధికారులు పేర్కొన్నారు.







# ఓటు హక్కును వినియోగించుకున్న విరుపాక్షి



**హొళగుంద,మే 13,ప్రభాతవార్త :** ఆలూరు నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి సోమవారం చిప్పగిరిలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు తమ యొక్క అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. రానున్నది వైసిపి ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. అలాగే వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు,విద్యాదీవెన, అమ్మఒడి తదితర పథకాలు కొనసాగుతాయన్నారు. నియోజకవర్గ ప్రజల చల్లని దీవెనలు తనపై ఉండాలని కోరారు. ఆయనతో పాటు సోదరులు శ్రీరాములు,తనయుడు చంద్రశేఖర్,లోకేనాథ్‌లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసిన ప్రతిఒక్క ఓటరుకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే హొళగుంద మండలంలోని పోలింగ్ బూత్‌లను వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి పరిశీలించారు.

# జూపాడుబంగ్లాలో పలుచోట్ల ఆలస్యంగా పోలింగ్..!

**తాటిపాడులో ఉద్రిక్తత పరిస్థితి**



**జూపాడుబంగ్లా, మే 13 ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రారంభమైప్పటికీ జూపాడుబంగ్లా మండలంలో కొన్ని చోట్ల ఈవీఎంలు మొరాయింపుతోపోలింగ్ ఆలస్యంగా ప్రారంభమైంది. రామసముద్రంలోని 192 వ పోలింగ్ కేంద్రం పోలింగ్ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా గంట ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది.అదే విధంగా తంగడంచలోని 132 పోలింగ్ కేంద్రంలో ఉదయం ఈవిఎంలు మెరాయించాయి. ఉదయం 8 గంటల తరువాత వాటి స్థానంలో కొత్త ఈవిఎంలను ఏర్పాటు చేసిన అనంతరం పోలింగ్ ప్రారంభమైంది.అదే విధంగా తరిగోపులలోని 169,170 పోలింగ్ కేంద్రాల్లో మధ్యాహ్నం తరువాత గంటసేపు ఈవిఎంలు మొరాయించడంతో ఓటర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పోలింగ్ ప్రారంభమైన తరువాత ఈవిఎంలు మొరాయించడంతో ఓటర్లు అసహనం వ్యక్తం చేశారు. అదేవిధంగా తూడిచెర్లలోని 193 పోలింగ్ కేంద్రంలోని ఈవిఎంలు మెరాయించిన పరిస్దితి.సోమవారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు ప్రశాంతంగా కొనసాగింది. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. ఉదయం మందకోడిగా సాగినా ఓటింగ్ తరువాత పుంజుకుంది. దివ్యాంగులు,వ ృద్ధులు అధిక సంఖ్యలో ఉత్సాహంగా వచ్చి ఓటువేశారు. తాటిపాడు గ్రామంలోని ఓ పోలింగ్ కేంద్రంలో వైకాపా పోలింగ్ ఏజెంట్ పోలింగ్ కేంద్రంలోనే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండని ఓటర్లకు చెబుతుండగా గమనించిన టిడిపి ఏజెంట్లు అడ్డుకోవడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. పోలింగ్ కేంద్రంలోనే ఇరుపార్టీలకు చెందిన వారు బహాభాహీకి దిగడండంతో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. పోలీసులు రంగ ప్రవేశం చేసి గుంపులను చెదరగొట్టడంతో ప్రశాంత వాతవరణం నెలకొంది. ఇరుపార్టీలకు చెందిననాయకులు ఒకరిపై ఒకరు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు





**ఆదోని,మే 13,ప్రభాతవార్త :** ఆదోని నియోజకవర్గంలో ఎన్నికల ప్రశాంతంగా జరిగాయి. నియోజకవర్గంలో మొత్తం 2,63,058మంది ఓటర్లు ఉండగా 256పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశారు. మొత్తం 1,71,874మంది ఓట్లు నమోదయ్యాయి. ఇందులో పురుషులు 85,893,మహిళలు 85,961,ఇతరులు 20మంది వున్నారు. ఎన్నికల అధికారులు ఎన్నికలు సజావుగా జరిగేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. మదిరె గ్రామంలో బూత్ నంబర్ 25,నాగలాపురం గ్రామంలో 66బూత్‌లో ఈవిఎంలు మొరాయించి దాదాపు రెండున్నర గంటలు ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది. పట్టణంలోని పర్వతాపురంలో ఈవిఎంలు మొరాయించడంతో రాత్రి 8.30గంటలైనా ఓటర్లు ఓటు వేసేందుకు క్యూలైన్‌లో నిల్చున్నారు. హనవాల్ గ్రామంలో ఇరు పార్టీల మధ్య మాటల యుద్ధం అరగంట సేపు సాగగా పోలీసులు అప్రమత్తం అయి ఇరువురిని చెదరగొట్టారు. పోలింగ్ ఉదయం 7గంటలకు ప్రారంభమైనప్పటి నుండి ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవడానికి భారీగా తరలివచ్చారు. ఆ అంచనాను చూసి గతంలో కంటే రికార్డుస్థాయిలో ఓటు నమోదు అవుతుందని ఇరు పార్టీల నాయకులు అంచనా వేశారు. అన్ని గ్రామాల్లో కలిసి 80శాతంపైగా పోలింగ్ నమోదు కాగా పట్టణంలో మాత్రం తక్కువగా నమోదైంది. టౌన్‌లో నివసించే ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవడానికి విముఖత చూపారు. గ్రామాల్లో ఓటు వేసేందుకు బారులు తీరారు. గత ఎన్నికల్లో 63శాతం నమోదు కాగా ఈ సారి గతంలో కంటే కొద్దిగా పెరిగింది. ఓటింగ్ నమోదు శాతం పెరగకపోవడానికి ప్రధాన కారణం ఎన్నికల అధికారుల తప్పిదం. ఒక కాలనీకి సంబంధించిన ఓట్లు తీసుకెళ్లి ఎక్కడో మరో కాలనీలో వేయడం గతంలో పార్టీ కార్యకర్తలు స్లిప్‌లు ఇచ్చేవారు. ఈ ఎన్నికల్లో బిఎల్ఓలు,సచివాలయ సిబ్బందికి అప్పగించగా వారు సరిగా అందించలేదు. నిరక్షరాసులు నెట్‌సెంటర్‌కు వెళ్లి తెలుసుకోవాలి అన్న పరిజ్ఞానం లేకపోవడంలాంటి కారణాలతో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోలేదన్నది అర్థమవుతుంది. ఓటింగ్ నమోదు శాతం అంతంతే ఉండడంతో ఏ పార్టీకి లాభం చేకూర్చునో అనేది కౌంటింగ్‌లో తెలుతుంది. ఇస్వి గ్రామంలో ఓటు వేసేందుకు వచ్చిన వ్యక్తి నీరసించి కుప్పకూలడంతో వెంటనే వైద్య సిబ్బంది పరీక్షలు చేశారు. వికలాంగులు,వృద్దులకు ట్రై సైకిల్ ఏర్పాటు చేశారు. వైసిపి ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి,కాంగ్రెస్ అభ్యర్థి రమేష్ యాదవ్,టిడిపి మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు,జనసేన ఇంచార్ జ్ మల్లప్ప దంపతులు,కార్పొరేషన్ డైరెక్టర్ గుడిసె కృష్ణమ్మ,మదిరె భాస్కర్‌రెడ్డి,దేవేంద్రప్పలు తమ వార్డులలో ఓటు వేశారు.

# ప్రశాంతంగా పోలింగ్





**నందికొట్కూరు,మే 13,ప్రభాతవార్త:** నంద్యాల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరి సోమవారం తన ఓటు హాక్కును ముచ్చుమర్రిలో వినియోగిచుకుననానరు. అలాగే కాంగ్రెస్సు పార్టీ అభ్యరి ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ పాములపాడు మంలం మద్దూరులో తన ఓటును వేశారు. నందికొట్కూరు నియోజకవర్గం వైసిపి అభ్యర్థిగా పోటీ చేసు ్తన్న డా.ధారా సుధీర్ తన ఓటు హక్కును పట్టణంలోని హాజీనగర్ పోలింగ్ కేంద్రంలో వినియోగించుకున్నారు. అల్లూరు గ్రామంలో 17వ బూత్ నందు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గిత్తా జయసూర్య తన ఓట హాక్కును వినియోగించుకన్నారు.